# జ్ఞాతవ్యము

( మొదటి భాగము )

గ్రంథకర్త

యం. దేవదాసు అయ్యగారు

గుంటూరు-2006 వెల :

Bible Mission HQ Guntur

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | | పేజి నం |
|---|---|---|
| 1. | పాపశోధన - జయించు సాధన | - 1 |
| 2. | వల, గాలము, పాటము | - 8 |
| 3. | దేవుడు నరులందరితో మాట్లాడుట | - 13 |
| 4. | బైబిలు, క్రీస్తు, క్రైస్తవత్వములోని సర్వవ్యాపకత్వము | - 23 |
| 5. | లూకా వ్రాసిన ప్రభువు చరిత్ర | - 33 |
| 6. | లేత విశ్వాసము - ముదురు విశ్వాసము | - 40 |
| 7. | దేవుని నిశ్శబ్దలక్షణము-క్రైస్తవుని స్థిరవిశ్వాసము | - 45 |
| 8. | దేవుడు చేసిన విందులు | - 58 |
| 9. | దైవసంబంధి అనుభవములు | - 62 |
| 10. | గెదరేనీయుల దేశపు మిషనెరీ | - 65 |

# 1. పాపశోధన - జయించు సాధన

**ఆది. 3:1-24; యోహా. 1:29; 1యోహా. 1:7.**

దీవెన:- వాక్యాశక్త ప్రియులారా! ఈదిన వాక్యధ్యానము ద్వారా సుళువుగా చిక్కులపెట్టు పాపమును జయించు వివేచనా సాధనములను ప్రభువు మీకు దయచేయునుగాక. ఆమేన్.

1. కుమారీ ఆలకించుము. పాపమునుగూర్చి వివరింతును. శోధన ఫలము అది భయంకరమైనది. అగ్నిహోత్రములో నిప్పు రవ్వలకు కాపురము దానికి ఆశక్తిగలదు, అంటితే అంటుకొనును. విదిలించినను కొంచమైన వదిలించకుండ, తగిలించకుండ పగవగ రాకుండా సగమైన బాధపడకుండ తొలిగిపోదు. అనగా అగ్నిలోని ఒక్కనిప్పురవ్వ, మాత్రమే అంటుకొనినయెడల అది మనము విదిలించలేము అనగా పగతీర్చుకోలేము, సరికదా అది కొంచెమైనను ఏడిపించకమానదు.

2. అమాయకులు, అజ్ఞానులు, బలహీనులు, మోమోటము గలవారు, పెద్దవారని భయపడువారు అజాగ్రత్తగా నున్నవారు చెడుగు నాలకించువారు తప్పక శోధనకు లోబడుదురు. అంతరంగమందు పాపమునకు ఆశపడి, దానిని మురిసికొని అది వీలుగాక ఉన్నవారు పది సంవత్సరములు గడిచినను, భక్తిలోనున్నను ఆ ప్రలోభము పుట్టించిన పాపములో తప్పక పడిపోదురు.

3. అమాయకులగు ఆది తల్లిదండ్రులు, ఆదాము అవ్వలు పడిపోయిరి. దాని భయంకర బారినుండి తప్పుకొనజాలకపోయిరి. నిలువబడి సర్పముయొక్కమాట వినుటవలన చెడిపోయిరి, ఎన్నడెరుగని వానిమాట నమ్మిరి. అసలు పాపములేని రోజులలో- అసలు పాపములేనివారు ఆచెడుగు మాటలు నమ్మి చెడిపోయిరి. దేవునిమాటను

హెచ్చరికను నిర్లక్ష్యము చేసిరి. దేవునికి మానవులకు శత్రువును కీడుచేయు సాతాను మాటలు లక్ష్యముంచి నమ్మిచెడిపోయిరి.

4. దేవునికి అవిధేయత చూపినందువలన వచ్చిన ఈ భయంకర పాపమునకు శక్తిగలదు. ఆశక్తి "శోధన" దానినుండి తప్పించుకొనలేము. ఈ పాపమునుండి బయటపడుదారి తెన్ను మనకు మనవే ఏదైనా చూచుకోగలమని ఈ జీవితములో తలంచరాదు అవి అధికప్రయాసములు, హృదయా ఆయాసములు ఫలితము బహుస్వల్పము.

5. మనము భక్తులము సాతాను శోధనలనుండి ఆవల పడితిమి. ఆలాటి శక్తికి ఆవలనుంటిమి మన ప్రాణములు ఈ శక్తినుండి విమోచింపబడెను అని చాలామంది భక్తులు తలంచు చున్నారుగాని అప్పుడప్పుడు వారి కథలు పరిశీలించిన అవి చాలా ఘోరముగా నున్నవి. వారి పరిస్థితులు చాలా భిన్నముగా నున్నవి. వారి విశ్వాస ఫలితము చాలా విచారకరముగానున్నవి. అయ్యో! ఈలాగు మారిపోతిని. అయ్యో! ఎందుకు పొరపడితిని. అయ్యో ఎందుకు పడితి. ఈసారి క్షమించు ప్రభువా! ఈసారి రక్షించు ప్రభువా! ఈ సారి స్వస్థపరచు ప్రభువా! ఇంక బుద్ధివచ్చినది మట్టుకొనను అని ఎన్నిసార్లు భక్తులు ఏడ్చుచు ఉన్నారు?

6. పాపమనునది మనము లోబడిన శోధనల ఫలితమే. ఎన్ని శోధనలు వచ్చినను సాతాను దయ్యములు ఇవి దూరిన మనుష్యులు, అక్రమకారులుగాను, టక్కరివారిగాను మారిపోవుదురు. మరి ఎవ్వరైనను ఎప్పుడైనను ఎక్కడైనను ఎంత శోధించినను అది శోధనయేగాని పాపముగాదు. అయితే మనము ఎక్కడ ఎప్పుడు పాపమునకు లోబడెదమో, చేసెదమో, అప్పుడది పాపము అగును.

7. ప్రతివాడు తన స్వంత దురాశచేత ఈడ్వబడును. వానిలోని పాపనైజము, వాని స్వంత చెడ్డ ఆశ వానిని ఆకర్షించును. యాకోబు 1:14.

8. సూదంటురాయి– ఇనుపముక్కలు, సూదులు పిన్నులకు వెండి బంగారు ముక్కలను ఒకచోట కుప్పపోసిన, ఈ కుప్ప దాపునకు సూదంటురాయి రాగా, దాని ఆకర్షణ శక్తి ఏ ముక్కలందుగలదో ఆ ముక్కలే పరుగిడి దానినంటుకొనును. తుప్పుపట్టి మష్టుగల ఇనుప ముక్కలు అంటుకొనునుగాని, బంగారు ముక్కలు అంటుకొనునా? ఆలాగుననే మష్టుగల హృదయముగలవారు సాతాను శోధన దగ్గరకు రాగా పరిగిడి అంటుకొని హత్తుకొందురుగాని పరిశుద్ధులగు బంగారు ముక్కలవంటివారు ఈడ్వబడుదురా?

9. రేడియో పెట్టెలోనికి ఒక తీగె, బ్యాటరీ లేక కరెంటుకు తగిలింతురు. రెండవతీగెను ఎక్కడ పెట్టుదురో తెలియునా? రెండవ దానిని భూమిలో నాటుదురు, అప్పుడు కరెంటు పాసై రేడియోపని చేయును. భూసంబంధము లేకుండ ఒక తీగెతో పనులు జరుగవు. ఆలాగే సాతాను కరెంటు తీగె ఒకటిసాగివచ్చినను మనము మన తీగెను కలుపనిదే అతడుగాని మరెవ్వరుగాని ఏ పని జరిగింపనేరరు. ఇది మన స్వంత ఇష్టమే, మన స్వంత కోరికయే, మనస్వంత దురాశయే మన తీగె. మన తీగెను మాత్రము సాతాను తీగెలతో కలుపకుండ జాగ్రత్తపడినచో మనము పాపము చేయకుండ ఉండగలము. మనము కలిపినచో బలహీనులమై మరులు కొల్పబడుదుము ఈడ్వబడుదుము.

10. ప్రతివాడు తన స్వంత దురాశచేత మరులు గొల్పబడును, అనగా 'చింతపండును' చూడగానే నీ నోటిలో నీరు ఊరును. ఎందుకు నీ నోటిలోనీరు ఊరవలెను? ఆ చింతపండు ఏమి చేసినది దాని నైజము

పులుపుగదా! దానిని చూచి నీవెందుకు నోరూరుచుందువు. **ఆలాగే ఒక చెడుగును చూచి నీనోరూరి నీవు చెడిపోవుచున్నావు.**

11. బాగుగా పండిన మామిడి పండునుచూచి నీవు ఆశపడుచున్నావుగదా! అది ఊరకనే తయారైకూర్చున్నదేగాని అది నిన్నేమి చేసినది, ఆలాగే తయారైనవారిని, వాటిని (అనగా పాపములో పడిపోయిన పండిపోయినవారిని, నేత్రములకు అందముగా కనబడినవాటిని, వారిని మోసకరముగా) చూచి మతిభ్రమ చెందినదెవరు? నీ దూరాశచేత నీవు మరలు గొల్పబడుచుందువుగదా! 12. ప్రతివాడు తన స్వంత దురాశవలన ఈడ్వబడును మరులు గొల్పబడును శోధింపబడునుగదా!

13. గనుక ఎవరైనను నేను దేవునిచేత శోధింపబడు చున్నానని అనగూడదు దేవుడెప్పుడైన శోధించువాడుకాదు. సహాయముచేసి సంరక్షించువాడు గాన ఏ శోధనగాని ఏ కష్టముగాని వచ్చినపుడు దేవుడే దీనిని పెట్టినాడని అనకూడదు సుమా. యాకోబు 1:13-18.

14. మరియు కొందరు ఇలాగు చెపుతారు. నన్ను వారు వీరు మోసపుచ్చినారు, పాపములో పడవేసినారు అని అందురు. అది శుద్ధతప్పు. నాకిష్టము లేకుండా, నాకు అంగీకారములేకుండా, నాకు తెలియకుండ, ఎవరునన్ను పాపములో పడవేయజాలరు. లోపల అసలు ఇష్టమును దాచుకొని అది తీర్చుకొన సంకల్పించుకొనియుండి అదికప్పిపుచ్చి పైకి వద్దువద్దు అని నటనచేయుచు మెల్లమెల్లగా చల్లచల్లగా వెంటాడి, వారెవరో బలవంతము చేసినట్లు, పైకికనబడుచు పాపము చేయుదురుగాని అది పరుల బలవంతముగాదు. ఆలాగైతే ఇంతకుముందు అనేకులు నిన్నడిగి బలవంతము చేసినారుగదా! వారందరికి లోబడినావా?

15. దయ్యములుగాని సాతానుగాని నే ఇష్టములేకుండా నేమియు చేయజాలవు నీవువాటికి ఆ శోధనకెంత స్థలమిచ్చెదనో అంతపని అవి జరిగించును. మనమిచ్చు దానినిబట్టియేగాని దయ్యములు మనలను బలవంతపరచి పని చేయజాలవు. దేవుడు మనలను అన్యాయము చేయలేదు. మరియు ఈ సంగతి సృష్టికర్తకు తెలియును, గనుకనే అపవాదికి చోటివ్వకుడి అని వ్రాయించినాడు. ఎఫెసీ. 4:27.

***16. దేవునికైనను మనము చోటివ్వకపోతే ఆయన బలవంతముగా మనలో తనమంచి పనినైననుచేయడు.*** మనమెంత అంగీకరించితే ఎంత స్థలమిచ్చితే దేవుడు అంతపని జరిగించును మీద స్వేచ్ఛను చెడగొట్టడు. మార్కు. 6:1-5. "ఆశీర్వదించుట- నీశక్తి యిష్టము ఆశీస్సుపొందుట - నాశక్తి యిష్టము" ॥యేసుప్రభువా॥

17. దేవునికి చోటిచ్చిన దేవుని బలము పొందుదుము. ఆ బలముతో సాతానును ఎదిరించినవాడు పారిపోవునని గలదు. వానిని ఎదిరించక వానిచేతులందు నిదురించినవాడెక్కడకో ఎత్తికొనిపోయి పాతాళములోపడవేయును సుమా! యాకోబు 4:7; ఎఫెసీ. 6:10-11.

18. దురాశ గర్భము ధరించి పాపముకనును అది పరిపక్వమై మరణమగును గనుక పాపము విషయము చాలా జాగ్రత్తగా నుండవలెను. యాకోబు. 1:15.

19. పాపమునకు మనమీద వాంచగలదు అది వాకిట పొంచియుండును ఎప్పుడు దొరికెదమా ఎప్పుడు దూరెదనా అని ప్రతి నిమిషము కనిపెట్టుచుండును సత్క్రియచేయని వానిపైకి దూకుటకు అదివాకిట పొంచియుండును. ఆది. 4:7.

20. పాపము సుళువుగా చిక్కుల పెట్టునది ఆరంభములో నది మధురము అంతమున నది విద్దూరము. మొదట పాపమును సంతోషముగా ఎత్తుకొందురు. గాని అన్ని చిక్కులే మొలచును. తుమ్మ

విత్తనములు బాగుగానే యుండును, ఆడుకోవచ్చును, విత్తుకొనవచ్చును. దానికొమ్మలు దాని వృక్షములు ముండ్లుకంపలే, ముండ్లకొంపలే సుమా! హెబ్రీ. 12:22.

21. ఈ భయంకరపాపము పరిహారమగుటకు శ్రీ యేసుక్రీస్తు ప్రభువు నిత్యపరిహార రక్తమును చిందించినాడు గాన ఈ పనులు చేయుము. క్షణక్షణము ఆయన పున్యరక్తమునందు నమ్మికయుంచుము. తల్లిగర్భములో తన రక్తమందు బుట్టిన బిడ్డ తన బిడ్డయేకదా! ఆ బిడ్డ చెడిపోయి దూరమైనను తన రక్తమందు పుట్టిన సంగతి నిజమేగదా! గనుక నిన్ను నీ పాపమును పరిహరించిన యేసు రక్తములో బుట్టిన నీవును ఆయన బిడ్డవే అని నమ్మికయుంచుము ఆయన బిడ్డవే గనుక తిరిగిరమ్ము. 22. సంపూర్ణ విధేయుడవుకమ్ము ఆయన చిత్తమునకు సంపూర్ణ విధేయులము కావలెను. అప్పుడు పాపములు తప్పించుకొందుము. ఎఫెసీ. 4:22-24.

23. క్రీస్తుపైనానుకొనుము. బిడ్డ తల్లిపై ఆనుకొన్నట్లు మనపూచీ లేకుండా అంత తన పూచీ అనుకొన్న పాపము తప్పించుకొందుము.

24. నిజముగా పాపము తటస్థించినపుడు దానిని దూరముగా పారవేసిన యెడల అప్పుడు మనము చచ్చినవారముగా మనలను మనమెంచుకొనినయెడల, పాపము తప్పించుకొందుము. యోబు. 11:13-19; రోమా. 6:11 తప్పకా చదువుము.

25. మన నిమిత్తము చనిపోయి బ్రతికిన క్రీస్తు ప్రతి నిమిషము తలంచుకొనవలెను. దివారాత్రులు దేవుని వాక్యమును ధ్యానించువారు ధన్యులు దైవధ్యానమువలన తప్పించుకొందురు.

26. ఈలాగు పై ఐదు విషయములు పట్టుదలతో ధ్యానించి అనుభవములో పెట్టుకొన్నవారు భయంకర పాపబంధములనుండి తప్పించుకొందుము.

Bible Mission HQ Guntur

27. భూలోకములో ఆదాము, హవ్వలు మొదటి పాపమును చేసిరి ఆ పాపముద్వారా ప్రపంచమంతా పాపసంకులమై పోయెను.

28. మొదటి పాపములో వెలుపటినుండియు లోపటనుండియు శోధనగలదు. గనుక ప్రతి పాపమునందును లోపట, వెలుపట పరిశోధనలుండును.

29. కనబడని శక్తి– ప్రతి పాపములో కనబడని శక్తియొకటి యుండును. అది బయటకు కనబడదుగాని పనులు జరుగుచుండును. కరెంటు తీగెలందు బయటకు తీగెలు కనిపించునేగాని ఆ తీగెలలో ప్రవహించుచున్న కరెంటు కనబడదు. కరెంటులో కనబడనిశక్తి ఉన్నది.

30. పాపములో కనబడని శక్తి దాగియుండి కనబడుచున్న వాటిద్వారా పని జరిగించును, శోధనతెచ్చును. ఈలాటి శోధన మానవ జాతినంతటిని నాశనము చేసెను. ఎఫెసీ. 2:2.

31. చెడుగుయొక్క కనబడని శక్తులు మనకు ముఖాముఖిగా దాపరింపవచ్చును. అవి కనబడకయుండునుగాని కొన్ని సలహాలు. ఆశలుచూపును. పాపము చేయుటకు శోధించును ఈ కనబడని శక్తిని గ్రహించుట కష్టము. అందువలన నరుడు సులువుగా లొంగుట. అపార్ధము పెడార్ధము చేయుట, అనుమానించుట తన ఇష్టప్రకారమే తీర్మానించి అబద్ధముగా నిందలు మోపుట జరుగుచున్నవి.

ప్రార్ధన:– పరలోకపు తండ్రీ! ఈ దిన వర్తమానముకై నీకే స్తోత్రములు. శరీరము, లోకము, సాతాను వీని తంత్రములను మేము ఎరుగుటకై మా అంతరంగములో నీ పరిశుద్ధ వాక్యవివేచనాశక్తి నొసంగుమని, మరియు నీ పరిశుద్ధాత్మతో మమ్ములను నింపుమని క్రీస్తు యేసునామములో అడుగుచున్నాము తండ్రీ! ఆమేన్.[1]

1. 1939వ సం॥లో దేవదాసు అయ్యగారు చేసిన ప్రసంగము.

# 2. వల, గాలము, పారము

**యెషయా 55:8-13; మత్త 4: 18-22; అపో.కార్య. 26:25-29; రోమా. 10:4.**

సువార్త సత్యములను వినుటకు వచ్చిన ప్రియులారా! సువార్తలోని శుభములు మీకు అందునుగాక! నేటి దినమున ధర్మశాస్త్రము చేసేపని, సువార్త చేసేపని మీకు వివరించుదును. మీరు ఎరిగిన రెండు మాటలు జ్ఞాపకము చేయుదును. అవి 1. వల. 2. గాలము. సువార్త వలవంటిదైతే, ధర్మశాస్త్రములో ఏమున్నదనగా,

ధర్మశాస్త్రములో బోధనాప్రమాణమున్నది. అందులో ఎ) ఆజ్ఞ బి) ఆచారము ఉన్నవి.

ఎ) 1) ఫలానిపని చేయరాదు. 2) చేసినయెడల శిక్ష. 3) ఆ శాపము సంతతిమీదకి వెళ్లును. 4) దేవునికోపాగ్ని రగులుకొనును.

ఇప్పుడు సువార్తికుడు చేయవలసిన పని ఏదనగా,

ఎ) 1. శిక్ష పరిహారము చేయుట, బి) మేలుచేయుట నేర్చుకొనుడి అని బోధించుట; 2. విశ్రాంతి కలుగజేయుట , 3. కీడు తీసివేయుట, 4 ఆదరించుట, క్షమించుట.

బైబిలులోని ఈ రెండు చెప్పవలయును కేవలము ధర్మశాస్త్రముచెప్పితే ప్రజలు గందర గోళ పడుదురు. (2) అయితే సువార్తచెప్పుటలోనే ఆదరణ కలుగును గనుక ప్రభువు శిక్ష తీసివేయును అనగా క్షమించును గనుక ఆయనను నమ్మవలెను అను ఈ రెండు చెప్పవలయును. వట్టి ధర్మశాస్త్రమునే చెప్పితే చెదరిపోవుదురు. ధర్మశాస్త్రము గాలము వంటిది గనుక గాయపరచును. సువార్త వల వంటిది. గాలములో పడిన చేప

బాధపడుతుంది, చివరకు చనిపోతుంది. వలలో పడిన చేప పారిపోవ తలంచినను, పారిపోలేదు. చేప ఎందుకు వలలోనుండి పారిపోవుటకు ప్రయత్నించును? హాని కలుగునని తలంచునుగాని నిజముగా హాని లేదని తరువాత గ్రహించును.

అపోస్తలులను చేపలు పట్టువారిని ప్రభువు పిలిచెను. వారు వలవేయగా మొదట చేపలు పడలేదు. ప్రభువు వలవేయుమని చెప్పగా చేపలు పడెను, వల పిగిలిపోవునన్ని పడెను. అలాగుననే (1) మొదట సువార్త చెప్పగా, వెంటనే చేపలు పడవు, అనగా సువార్తను అంగీకరింపవు. (2) అయినను చెప్పగా చెప్పగా, వల పిగిలిపోవునంతగా చేపలు పడినట్లు, గుడి నిండునట్లుగా వత్తురు. అప్పుడు అనేకమంది విరోధులు సువార్తకు విరుద్ధముగా చెప్పుదురు. ఆ సమయములోకూడ వల పిగిలిపోవునట్లు కనబడును. (3) కాని ఎప్పుడైతే పాలివారు వచ్చి సహాయము చేయుదురురో, అప్పుడు సువార్త పిగిలిపోదు అందరు చివరకు రక్షింపబడుదురు.

ఈ లోకములో రక్షించబడక హేడెస్సులోనికి వెళ్ళువారు ఎవరనగా, 1) సువార్త విననివారు, 2) సువార్తవినియు, మారుమనస్సు పొందనివారు, 3) ధర్మశాస్త్రము విని నిరాశ చెందినవారు, 4) పాపము వదలిపెట్టవలయునని ఆశ ఉన్నను, వదిలించుకొనే శక్తిలేనటువంటివారు.

వల ఎచ్చట వేయవలెను? 1) 'మీరు సమస్త రాష్ట్రములకు వెళ్ళి సువార్త ప్రకటించుడి, భూమిమీద నాకు సర్వాధికారము ఇవ్వబడినది అని ప్రభువు చెప్పెను. 2) మీరు లోతుగా వెళ్లి వలవేయుడి అనగా పాతాళ లోకములోనికి అనగా భూమిమీదనుండగా నిరాశ స్థితిలోనున్న వారికి, పాతాళలోక లోతుననున్న హేడెస్సులోనున్నవారికి

ఉదా:- తప్పిపోయిన కుమారుడు తండ్రిని విడిచిపెట్టెను. దూర దేశమునకు వెళ్లెను, అక్కడ పందులతో సమానుడాయెను అనగా హేడెస్సులోనికి దిగిపోయి, అక్కడి వారితో సమానుడాయెను. అక్కడ మారుమనస్సుపొంది, తండ్రి జ్ఞాపకమువచ్చుట సువార్తపనియైయున్నది. గాన లోతుగా వెళ్లినను రక్షింపబడుదురు. గనుకనే ప్రభువు- 'లోతునకు వెళ్ళి వలవేయుమని' పేతురుతో చెప్పెను. పేతురు లోతుగా వెళ్లెనా? నావ లోతుగా వెళ్లెనా? ఎవరూ లోతుగా వెళ్ళలేదు. కాని వల వెళ్లెను. ఆ రీతినే సువార్త హేడెస్సుకుకూడా వెళ్లెను.

పేతురు, యోహానులు వేసిన వల ఎంత పెద్దది. పేతురు వేసిన రెండవ వల ఎంత దూరము వెళ్లెను? 3వేల మందికేకాదు తరువాత సర్వరాష్ట్రములకు వెళ్లెను. వారువేసిన వల తీసివేయబడలేదు. ఈ దినములయందుకూడ ఆ వల పనిచేయుచున్నది. ప్రభువు చేపలు పట్టుమనగా పేతురు ఆ వలను పట్టెను కాని ప్రభువు మనుష్యులను పట్టు వానిగా చేయుదుననగా ఆ వలను వదలిపెట్టెను. మొదటి వల లాభము లేదు. కాని రెండవ వల పనిచేయుచున్నది. మొదటి వల వేసినపుడు పేతురు సముద్ర చేపలను తిననే తినలేదు. గాని రక్షణ వలవేసి రక్షణఫలము అనుభవించెను. రక్షణలో నిరాశ చెందినవారికి కూడ సువార్త అందును. వలవేసినపుడు ఏదో ఒకప్పుడు రక్షణ తప్పదు.

కొలస్స. 2:16 వల, గాలము కథ:- ప్రభువు నావను లోతునకు నడిపించవలెనని చెప్పెనుగదా! అప్పుడు చేపలు ఉపరి భాగమున లేవు. ఉపరిభాగము దాటి, మధ్యజల భాగము దాటి, అడుగున ఇసుక భాగములోనికి వెళ్లి అక్కడ ఉన్నవి. వల వేయుటతోనే వలలోనికివచ్చి వేసెను. ఈ సంగతి ఒక సంగతిని జ్ఞాపకము

చేయుచున్నది. పాపులు నిరాశలోనికి వెళ్లుచున్నారు. ఎందుకనగా, 'తమ పాప క్షమాపణ కొరకు ప్రార్థించవలెనను నిశ్చయత తెలియక నిరాశలోనికి వెళ్లుచున్నారు. పాపమును జయించే శక్తి కొరకు ప్రార్థించి దొరకక, ప్రార్థన, బైబిలు చదువుట, సువార్త పని, చందావేయుట మాని చతికిల పడుచున్నారు. అట్టివారిని ఆ చివర పట్టుకొనుటకు ప్రభువు వెళ్లగలరు. గనుకనే నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు ఈలోకమునకు వచ్చెనని ప్రభువు చెప్పెను. భూమియొక్క అంత్య భాగములోనికి మీరు వెళ్లిన నేను మిమ్మును అక్కడనుండి తీసికొని వచ్చెదను అని యెహోవా సెలవిచ్చెను.

తప్పిపోయిన గొర్రె మంద విడచి, ఊరు విడిచి ఎక్కడికో పోయెను. కాపరి అక్కడకు వెళ్లి తీసికొని వచ్చినారు. తప్పిపోయిన కుమారుడు ఇల్లు వదలి వేరే దేశము పోయినాడు. దుష్ట సహవాసము వలన ఇబ్బంది పడినాడు, పనిలేక విచారించినాడు, ఆ తరువాత పందుల పొట్టు దగ్గరకు వెళ్లినాడు. చివరకు తండ్రి ప్రేమ జ్ఞప్తి వలన తండ్రి యొద్దకు వచ్చినాడు. అట్లే పాపులు ఈ లోకములో అనేకమైన గడువులను అంగీకరించక మరణములోనికి వెళ్లుచున్నారు. తుదకు హేడెస్సుకు వెళ్లుచున్నారు. నావను 'లోతునకు నడిపించండి' అని శిష్యులకు చెప్పిన ప్రభువు లోతులోనికి పోయిన హేడెస్సు వాస్తవ్యుల దగ్గరకు వెళ్లి, అనగా భూమ్యాంత లోకమునకు వెళ్లి, అక్కడున్నవారిని ఉన్నతమైన పరదైసుకు కొనిపోవుచున్నాడు. గాలము వల్ల చేపకు గాయము కలిగి బాధపడును. అట్లే మోషే ధర్మశాస్త్రములోని ఆజ్ఞల ప్రకారము నడువని పాపులకు భీతి, గాయము కలుగును. అయితే,

వల వలన చేపలకు హాని కలుగదు, అట్లే సువార్త బోధవల్ల ప్రజలకు హాని కలుగదు. మరియు ధర్మశాస్త్రము వల్ల బెదిరింపులు, శిక్షలు, శాపములు, తీర్పులు వినబడును. అయితే, సువార్త బోధవల్ల ఆదరణ, సంతోషము, విశ్రాంతి, ఉపదేశము, రక్షణ భాగ్యము, పాపక్షమాపణ, జీవనశక్తి, మోక్షలోక ప్రవేశము కలిగి, ఈ మొ॥వి అన్నియు మారుమనస్సు పొందువారికి కలవని బోధించుచున్నది.

షరా:- బోధన ప్రమాణములో అనగా ధర్మశాస్త్ర బోధలలో రక్షణ మార్గము లేకపోలేదు. అందులో ఎక్కువ భాగము పాప విసర్జన కలదు. సువార్తలలో పాప విసర్జన బోధ లేకపోలేదుగాని ఎక్కువ ఆదరణ కలదు. బోధన ప్రమాణము గాలము వంటిదైతే, సువార్త వల వంటిదైయుండును. పాతవల పారవేసి, రక్షణార్థమై మనుష్యులను పట్టవలసిన క్రొత్తవల- పేతురు, మొ॥నవారు ఉపయోగించి అనేకులను ప్రభువు తట్టుకు త్రిప్పిరి. అదే సువార్తవల. ఆ వల వలననే నేటివరకు అన్ని జనాంగములకు రక్షణవార్త అలుముకొనుచున్నది, పాపులనుచేర్చుకొనుచున్నది. నిరాశ పడేవారిని లోతుకు పారిపోయిన వారిని ఆ వల చేపట్టును. ఆ వల హేడెస్సు వరకు అలుముకొని అక్కడకూడ అదేపని చేయుచున్నది. అట్టి పనిలో పాలుపొందుటకు ప్రభువు తన వాక్యముద్వారా మిమ్ములను సిద్ధపర్చుకొనునుగాక. ఆమేన్.[1]

---

1. జులై 3,5,6 తేదీలు 1945వ సం॥ రాజమండ్రిలో దేవదాసు అయ్యగారు చేసిన ప్రసంగము.

# 3. దేవుడు నరులందరితో మాట్లాడుట

**ఆది. 17:22; 18:23; నిర్గ. 33:11.**

దైవాశక్తిపరులైన విశ్వాసులారా! నేటికాల వాక్యధ్యాన మూలముగా సదాకాలము మీతోకూడా ఉన్నాను అని చెప్పిన ప్రభువు మీకు కనబడి, మీతో మాట్లాడునుగాక! ఆమేన్.

దేవుడు, మనిషితో మాట్లాడేవాడైయున్నాడు. అయితే మనిషి పాపము చేసి దేవునికి దూరమైనందున దేవుడు స్వయమముగా మనిషితో మాట్లాడుటకు సందులేదు. గనుక దేవుడు

1. మొదట సృష్టిద్వారా మనిషితో మాట్లాడుచున్నాడు, అనగా ఆకాశముద్వారా, భూమిద్వారా మాట్లాడుచున్నాడు. 2. బైబిలుద్వారా మాట్లాడుచున్నాడు. దేవునిమాటలు బైబిలుగ్రంథములో వ్రాయబడియున్నవి. బైబిలు పుట్టకముందు దేవుడు పైరెండు సాధనముల ద్వారా మనిషితో మాట్లాడుచుండెను. 3. అంతేకాక జ్ఞానముద్వారా మాట్లాడుచున్నాడు.

4. మనస్సాక్షిద్వారా మాట్లాడుచున్నాడు. ఈ లోకములో 'ఏది మంచిదో ఏది చెడ్డదో మీకు తెలియదు. సృష్టిని కలుగజేసిన వాడను నేనే' అని దేవుడు ప్రతి మనిషితో మాట్లాడుచున్నాడు. గనుక మీలోనిజ్ఞానమునుబట్టి తెలుసుకొనండి, ఏది సబబుగా ఉన్నదో! మంచి చేసేటప్పుడు మనసుకు బాగుండును. చెడుగు చేయునపుడు మాత్రము మనసు కొట్టుకొనిపోవును. దేవుడు యంత్రములద్వారా (శబ్ద తరంగాలైన మైక్, రేడియో, టెలివిజన్‌ల ద్వారా ప్రకటింపబడే సువార్త) మాట్లాడుచున్నాడు. ఈ యంత్రములుద్వారా అనేకమందితో మాట్లాడు చుండగా, నా యంత్రములద్వారా (బూరలతో)

మాట్లాడకూడదా? మీరు ఈ బూరద్వారా వినుచున్నారు. నా స్వరము విన్నారా? విన్నారు. అయితే, మనిషే దేనిని లెక్కచేయుటలేదు అని దేవుడు నా ఆజ్ఞలు వ్రాస్తాను' అని వ్రాసి ఇచ్చెను. అన్ని సంగతులు చెప్పుచున్నను, బైబిలు ఇచ్చెను. ఈ బైబిలు చదువుకొంటే పై నాలుగును అందులోకలవు. ఇవి అన్నియు ఇచ్చినను మనిషి దేవుని లెక్కచేయలేదు. బైబిలు రాకముందు దేవునిని గ్రహించలేక పోయినందున మనిషికి అన్ని నష్టములు కలిగెను. అజాగ్రత్తవల్ల రెంటికి (మనిషి, మనస్సాక్షి) నష్టమే! పాపముచేసినందున మానవుని మనస్సాక్షి సరిగా చెప్పుటలేదు. పాపము లేకపోతే సూర్యునిచూచి ఎంత మంచి వెలుగు దేవుడు ఇచ్చెను అనునుగాని ఇప్పుడు పాపము వచ్చినందున దేవుడు ఎంత ఎండ ఇచ్చెను! అని మనిషి దేవుని చెడుగా తలంచుచున్నాడు. పాపమువల్ల మనిషి హృదయము అంతయుచెడుగు అయిపోయెను. గనుక మోషే అనే దైవజనుడు పుట్టువరకు దేవుడు ఊరుకొని, ఆయనకు విద్యనేర్పి, పారిపోయిన వానికి మరలా కనబడి, మోషే! నీతో చెప్పినది 70మందికి చెప్పు, వారు అందరితో చెప్పుదురు" అని మోషేతో సృష్ట్యాది మొదలుకొని, ఏర్పాటు జనాంగముయొక్క వాగ్దానదేశ ప్రవేశము వరకు జరిగిన సంగతులున్నియు విపులముగా వ్రాయించెను. ఈలాగున మోషే తన వ్రాతను 70మందికి, వారు తర్వాత పుట్టినవారికి ఆ వ్రాతలు అందించిరి. అదియే బైబిలులోని ఒక భాగమైన పాతనిబంధన గ్రంథములోని ప్రాముఖ్య భాగము.

గనుక మనస్సాక్షి తప్పని చెప్పితే బైబిలు చూడవలెను. ఇది వ్రాయబడినది గనుక ఇందులో తప్పు ఉండదు. యేసు జన్మించినపుడు చూడవచ్చిన జ్ఞానులు, యూదులు రాజు ఎక్కడ అన్నారు. జ్ఞానులు

పండితులుద్వారా తెలుసుకొనిరి. వారు బైబిలుద్వారా ఆ సంగతి తెలుసుకొనిరి. అలాగే బైబిలులోనున్న సంగతులను, బైబిలు ఎరిగిన వారే పరీక్షించవలెను. ఒకవేళ బైబిలులోనున్నది నచ్చకపోతే, దేవుడు సృష్టిలో ఉంచిన ఈ అయిదు సాధనములు నమ్మనివారిని ఏమి చేయగలము. దేవుడు ఇంకొక ఉపాయము చేసెను. ఆయన లోకమునకు అన్ని ఇచ్చెను అప్పుడుకూడా నరుడు దేవుని మరచెను. ఆకాశమువైపుచూచి, చుట్టు చూచి, 'వర్షము కురిసినందున మొక్కలు మొలిసినవి' అని తలంచి దేవుని కార్యమును విస్మరించెను. అంతేకాక ఈ మనసుకు ఏమి పనిలేదు. ఇప్పుడు దేవుడు ఉన్నాడు, రేపులేదు అనును. జ్ఞానము అంతే, బైబిలు అంతే. బోధకులు అంతే. నేను ఏది వినను, నాకు సుఖమే నా దేవుడు. దేవుడు, సుఖముద్వారా మాట్లాడుచున్నాడు" అని మనిషి, మనస్సాక్షి స్వరమును, దేవుని సాధనములను తేలికచేసి, దేవునినిగుర్తించక ఉండును. అయితే దేవుడు మానవునకు అనేక విధములుగా తెలియజేసికొనుచున్నాడు. ఎండలో కాళ్లుకాల్తే పరమాత్మా! రక్షించు అని పిలుస్తాము. వర్షములో తడిసినందున పడిసెము పట్టును. ఈ విధమైన శ్రమలుద్వారా దేవుడు మనిషితో మాట్లాడును. సుఖములు అనగా విద్య, బట్టలు, గాలి, నీరు, పండ్లు, తిండి, నిద్రవల్ల, అన్నిటివల్ల సుఖము. వీటిద్వారాను దేవుడు మాట్లాడును. అప్పుడైన దేవుడు మనిషికి నచ్చలేదు గనుక శ్రమలను రానిచ్చును. ఈ శ్రమలు మనిషికి ఉపకారం దేవుడు దేవుడు మనకు శ్రమ ఉంటేనేగాని దైవభక్తిరాదు. కొంతమంది సుఖములో కూడా దేవా! అందురు. ఈ ఏడు సాధనములుద్వారా దేవుడు లోకమంతటితో మాట్లాడుచున్నాడు. ఇంకను నరుడు వినుటలేదు. దేవుడు ఇంకొక ఉపాయం కనిపెట్టెను. బైబిలు ప్రకారం

మతములను పంపి యూదులుచేతులలో బైబిలు నుంచెను. పాపము లోకములోనికి వచ్చిన తర్వాత జనులు విస్తరించిరి. ఇన్ని జనాంగములలో కాస్త మెరుగు అందుచేత యూదులను ఏర్పరచెను. వారిని 400 ఏండ్లు ఐగుప్తులో 40సం॥లు అడవిలో తర్వాత పాలెస్తీనాలో స్థిరపరచెను. యూదుల మతముద్వారా దేవుడు వారితో మాట్లాడెను. యూదులకు బైబిలు ఉన్నది. ఇతరులకు అదిలేదు. ఇతరులు బైబిలు తీసికొనుటకు సిద్ధముగాలేరు. దేవుడు యూదులకు బైబిలునేర్పి మీరు అందులోని సంగతులు వారికి చెప్పండి అన్నది, ఇతరులను గూర్చిన దేవుని ఉద్దేశము. అయితే, ఇదే యూదులు దేవునిని సిలువ వేసిరి. ఇతరులకంటె భక్తులు చేసినదే గొప్ప పాపము. అందుకు యేసుప్రభువు 12మందిని ఏర్పర్చుకొని, భక్తులకు, ఇతరులకు సరిపడునట్లుగా పాతనిబంధన, క్రొత్తనిబంధన అను రెండు భాగములను ఇచ్చెను. దానిని ఆది సంఘమునకు ఇచ్చెను గనుక దేవుడు అన్యమతముద్వారా భక్తులకు (యూదులకు) బోధచేసెను. ఇతరులు నన్ను విడచి సృష్టిని పూజించుచున్నారు అని యూదులద్వారా వారితోకూడా మాట్లాడెను. మీరు అందరికి చెప్పండి అని క్రైస్తవులకు బోధచేసెను. అన్యమతము, యూదులమతము, క్రైస్తవమతము ఇప్పుడు అన్నిమతములుద్వారా దేవుడు మాట్లాడుచున్నాడు. హెబ్రీ. 1:1లో ఉన్నట్లు, దేవుడు లోకమును కలుగజేసినది మొదలు, ఇప్పటివరకు ఏదో ఒకవిధముగా మాట్లాడుచునేయున్నాడు.

ఆయన శాశ్వతముగాయుండే దేవుడు. అనగా శాశ్వతుడైన తండ్రిగా నున్నాడు. ఈ నిరుత్సాహ లోకములో, ఉత్సాహపడు ఆత్మను; ఈ అజ్ఞాన లోకములో అనగా జ్ఞానోదయము, మంచి చెడులను ఎరుగని ఈ లోకములో వాక్యానుసారముగా నడుచుకొన జ్ఞానోపాయమును దేవుడు ఏర్పరచియుంచినాడు..

గనుక ఆయన మాట్లాడే దేవుడైయున్నాడు. భూలోకంలో మొదటి మతముపేరు విగ్రహారాధన మతము. పాపప్రవేశమునుబట్టి మతములు అనేకములుగా పుట్టుకొచ్చినవి. వాటిలో కొన్నిటిని వివరించుదును.

1. సృష్టిని పూజించువారు, సృష్టిమతము. దానిని దేవుడు ఎందుకు రానిచ్చినాడు? వారి తర్వాత ఎన్నికజన మతము, యూదుల మతము రావలసియున్నది గనుక. వీరు ధర్మశాస్త్రము గలిగి దేవుని స్వరము వినుచున్నారు. ఈ యూదుల మతము దేవుని ఆజ్ఞలు, ఆచారములు, లోకమునకు రక్షకుని పంపెదనని దేవుడు వాగ్ధానమిచ్చిన మతమైయున్నది.

(1) సృష్టి మతము:- దేవుడు కనబడనందున ఈ మతము కలిగెను. వస్తువులు కనబడుచున్నందున సృష్టే మతముగా ఇది ప్రారంభమయ్యెను.

(2) ఎన్నికమతము:- ఇది రక్షకుడు రానైయున్న మతము. సర్వలోక రక్షకుడు ఉద్భవించు మతము ఉండగా, ఇంకా సృష్టి మతము ఎందుకు? ఈ వరుసలోనిదే యూదుల మతము. ఇండియాలోని హిందుమతము, పాలెస్తీనాలోని ఇస్లాంమతము, ఈలాగు ప్రపంచమంతా ధర్మములు అనేకములున్నవి. హిందువులకు, బౌద్ధులకు గ్రంథములున్నవి. సృష్టిమతము వారికి గ్రంథములేదు.

పారసీక మతము:- ఇది అగ్నిపూజ చేయు మతమైయున్నది. ఆ తర్వాత వచ్చిన మతము, క్రైస్తవమతము. మామిడికాయ పండిన తరువాత మామిడిపండు అనిపించుకొనును. క్రీస్తువచ్చినాడనే చెప్పేదే క్రైస్తవమతము అయినది. ఆ తర్వాత వచ్చినది ఇస్లాం మతము. వీరికి గొప్పగ్రంథము కలదు. ఇంకొకమతమున్నది. అది ఇకా పురాతనమైనది. అన్నిటికన్న పురాతనమైనది నాస్తికమతము (దేవుడులేదు అనుమతము).

ఎప్పుడైతే ఆదాము అవ్వలు పాపములో పడినారో, దేవుడు తీర్పు ఎప్పుడు వినిపించి పైకి వెళ్లినాడో, అప్పటినుండి దేవుడు లేడనే మతము ఆరంభమైనది. మిగిలినవారు అనగా ఆదాము, అవ్వల వరుసలోనివారు దేవుడు ఉన్నాడు. పరలోకములో ఉన్నాడు అన్నారు. కనబడని దేవుడు, మాట్లాడని దేవుడు, 'లేడు' అని నాస్తికులు అన్నారు. వారు దేవుని ఒప్పుకొనలేదు. తక్కినమతములవారు దేవుడు ఉన్నాడు అన్నారు. వీరు ఆస్తికమతస్తులు. నాస్తికులు దేవుడు ఏడి చూపండి! అన్నారు. వారిలో ఇదొక గడుచుతనము ఉన్నది. అన్నిమతస్తులలో గొప్ప పండితులు గలరు. అందరికన్న ఎక్కువ పండితులు (క్రైస్తవులు) మతములో కలరు. అయితే అన్ని మతములు ఒక్కటే అగునా? అన్ని మిషనులు ఎపుడు ఒకటి అగునో, అపుడే అన్ని మతములు ఒకటి అగును. అపుడు వాటిమీద వ్రాయబడియున్న ప్రశ్నలు గాలిలో అంతర్ధానమగును. యేసుప్రభువు– ఇవి కాని వేరే గొర్రెలున్నవి, వాటిని చేరుస్తాను. అప్పుడు మంద ఒకటి కాపరికికూడ ఒకడగును అని చెప్పెను. దేవుడు రెండు మందల గురించి, అవి ఏకమైన స్థితిగురించి పై వాక్యములో చెప్పెను.

**దేవుడు మాట్లాడు విధము:–**

(1) సృష్టిద్వారా మాట్లాడుట, (2) దేవుడే స్వయముగా మాట్లాడుట. మనిషి రెండవ దానికి సిద్ధముగా లేడు గనుక మొదటి దానిద్వారా దేవుడు మాట్లాడుచున్నాడు. తనకుమారునిద్వారా నేటివరకు, అంత్యతీర్పువరకు దేవుడు మాట్లాడుచూనే ఉండును. దేవుడు యూదులతో మాట్లాడినాడు. అలాగే ఇతర మతములద్వారా మాట్లాడుచున్నాడు. నాస్తిక మతముద్వారాకూడ మాట్లాడుచున్నాడు. ఇవన్ని మనిషి అంగీకరించినయెడల దేవుడే స్వయముగా మాట్లాడును. యూదులు–'నీవు వస్తావని ఎంతకాలము మమ్మును సందేహ

పెట్టెదవు' ఇంతవరకు నేను చెప్పినవి నేను చెప్పాను. అలాగే ఇప్పుడు చెప్పుచున్నాను 'అన్ని మతములుద్వారా మాట్లాడుచున్నాడుగాని' అన్ని మతములలోని సత్యాంశసారము వేరువేరు.

(3) ఇంకొకమతమున్నది. అది శక్తిపూజ చేసే మతము. వారికి కనబడును, మాట్లాడును దేవుడు కాదుగాని దయ్యము గనుక అది దయ్యముల మతము. (4) షింటో మతము (జపాను). దీని భావము, నా మతము నాకు తోచినమతము. అన్నిమతములుద్వారా ఆయన మాట్లాడవలెననుకొన్నాడు గనుక అన్నిటిని ఆయన రానిచ్చెను. దేవుడు స్వయముగా అందరితో మాట్లాడునుగాని గ్రంథ ఆచారములు మొదలైన వాటిద్వారా తెలియపర్చుకొనెను. మతముల మొదటి ఉద్దేశము ఏదనగా, దేవుని పూజించుటకు మనము సృష్టిని పూజించుచుండవలెను. ఆ దేవునికే చెందును. ఈ సృష్టి ఆరాధికుల మతము తర్వాత వచ్చిన యూదుల మతముద్వారా, హిందు మతముద్వారా ఆయన ఏమి మాట్లాడుచున్నాడు! ప్రతి మతము ద్వారా లోకమునకు దేవుడు ఒక వర్తమానము పంపిచుచున్నాడు. ఆ వర్తమానములు వారు వారి గ్రంథములో వ్రాసిపెట్టినారు. దేవుడు ఎందుచేత ఈ మతములను రానిచ్చినాడు అనగా, మనుష్యులు మతములను ఏర్పాటు చేసుకొన్నప్పుడు ఆయన వాటిద్వారా మాట్లాడుటకు పూనుకొనెను. అయితే దేవుడు స్వయముగా అన్నిమతములవారితో మాట్లాడుటకు సిద్ధముగానేయున్నాడు. త్వరలో ఆ కాలము రానైయున్నది.

నేడు ప్రపంచములో ఉన్న మానవులందరును బ్రతుకుదెరువు నిమిత్తము ఒక పని చేస్తున్నారు. అది జ్ఞానమునకు సంబంధించిన పని. (1) విద్య నేర్చుకొనుచున్నారు. (2) చేతి పనులు

నేర్చుకొనుచున్నారు. వీటివల్ల, జ్ఞానబలము, వృద్ధి కలుగును. నరుని బ్రతుకులోని చెడుగుకు విశ్రాంతిలేనందున జబ్బులు, అందునుబట్టి వైద్యశాఖ అవసరమైనది. ఈ మూడు మానవులు స్వయముగా ఏర్పాటుచేసికొనిరి. మానవులు ఈలాగు ఏర్పాటుచేసికొనిన దేవుడు ఊరుకొనెను. ఆ అన్నిటిద్వారా మాట్లాడుటకే ఇవి ఏర్పాటుచేసెను. విద్యశాఖద్వారా, అలాగే అన్నిశాఖలద్వారా దేవుడు ఏమి వర్తమానమిస్తున్నారు. తన కుమారుని గూర్చిన వార్తను వినిపించుచున్నారు. దేవుడు చేసిన అన్యాయమేమి? ఆయన అన్నిటిద్వారా మాట్లాడుచున్నారుగాని మానవులే ఆయనమాట వినుటలేదు.

(1) సృష్టిద్వారా, జ్ఞానముద్వారా, మనస్సాక్షిద్వారా, బైబిలుద్వారా, మనుష్యులు ద్వారా, దేవుడు మాట్లాడుచున్నాడు. ఈ ఐదును పై మూడుకు సమానము. ఇవిగాక ఆయనే స్వయముగా మాట్లాడుచున్నాడు. పై సాధనములు ద్వారా దేవుడు మాట్లాడినపుడు వినకపోతే, రేపు ఆయన మాట్లాడితే ఏలాగు వినగలరు? మరిదేనిద్వారా ఆయన మాట్లాడిననూ, తెలిసికొనకపోతే, మానవుడు ఆయన స్వరమును వినుట ఏలాగు? ఈ విషయములు అన్ని బైబిలులోగలవు గనుక ఇది చదువుట ముఖ్యము. బైబిలు పఠన మహాముఖ్యము. ఇపుడన్నియు గూడార్థమే! ఇవి అయిన తర్వాత స్వయముగా మాట్లాడును. తర్వాత రెండు విధములుగా మాట్లాడును. దేవుడు అందరితో స్పష్టముగా మాట్లాడే రోజు వచ్చుచున్నది. మనము కనిపెట్టుకొనినప్పుడు దేవుడు స్వయముగా మాట్లాడును. అన్ని మెట్లు ఎక్కవలెను. అప్పుడు పైకెక్కవచ్చును అనగా చిట్ట చివరకు చేరుకొనగలము. మెట్లు ఎక్కినపుడు మరలా జారిపోవుటకూడా గలదు.

కనుక ఇంకను పైకెక్కవలెను. అన్ని మెట్లమీద మనోనిదానము ఉండవలెను. పైనుండిపడిన వారలు మొదట మెట్టుకు వస్తారు. అలాగే విశ్వాసులు అన్ని మెట్లుమీద ఉన్నారు. **మనోనిదానము కుదరకపోతే ఏ మెట్టు కుదరదు.** సృష్టిలోని సాధనములద్వారా దేవుడు పంపిన వర్తమానము మానవుడు వినకపోతే, ప్రార్ధన మెట్లుద్వారా మనిషి దేవునితో మాట్లాడే అవకాశము కల్పిస్తున్నాడు. అక్కడ దేవుడు మనిషితో, ఇక్కడ మనిషి దేవునితో మాట్లాడుట జరుగుచున్నది. దేవుడు నిత్యము మనిషితో తన సాధనములద్వారా మాట్లాడుచున్నాడు గాని మనిషి ఆ నత్తవలె అప్పుడప్పుడు జారిపడుచున్నాడు గాని దేవుని సత్యము కొండమీద మెట్లవలె తిన్నగా ఉన్నది. ఆ ప్రయాణములో ఇంకొకరువచ్చి 'ఏమయ్యా! ఇంకా ఇక్కడే ఉన్నావని అడిగి, నేను పోతున్నాను అని ఏలాగుపైకి పోవునో అలాగే కొందరు విశ్వాసులు దేవునితో మాట్లాడి, ఆయనతో నిత్యము ఉండుటకు వెళ్ళిపోవుదురు. వారు మెట్లమీద పరుగెత్తినారు గనుక దేవునితో వెళ్ళిపోయినారు. కొందరు దేవుడు మాట్లాడే మెట్టులేదని అనుచున్నారు, లేదనుచున్నారు. "దేవుడు ఎట్లు మాట్లాడును? బైబిలు అంతా దేవుని ప్రత్యక్షత ఉన్నది. దేవుడు మాట్లాడిన పుస్తకము బైబిలు ఒక్కటే, అన్ని ప్రత్యక్షతలు అందులోనే ఉన్నవి. ప్రకటనలో ముఖ్యముగా దేవుడు మాట్లాడెను. యోహానుతో స్పష్టముగా మాట్లాడెను" అని అందురు. ఎస్తేరు గ్రంథములో దేవుడు గూఢార్ధముగా తప్పించెననిగలదు అని వారందురు. అయితే నేడును దేవుడు కనబడును.

దైవప్రత్యక్షత పొందుటకు మనము ప్రత్యక్షపు గుడారము లోనికి వెళ్లవలెను. మోషే (1) ఆవరణము, (2) పరిశుద్ధ స్థలము,

(3) అతిపరిశుద్ధ స్థలముగల గుడారమును ఏర్పాటు చేసెను. ఆ మూడవ దానిలోనికి ప్రధాన యాజకుడు సం॥మునకు ఒకసారి వెళ్లవలెను. మహాభయముతో వెళ్ళవలెను. అన్ని ఉతుకుకొనవలెను. ఇదే దర్శన లేదా ప్రత్యక్షత పొందే మెట్టు. ప్రార్థనమెట్లలోని మొదటి ఆరు మెట్లు ఆవరణము పరిశుద్ధ స్థలమువంటివి. చివరమెట్టు అతిపరిశుద్ధ స్థలము వంటిది. అలాగే ఇప్పుడు ఎవరైనా అట్టి ప్రత్యక్షతా స్థలము కట్టిస్తే, ఇప్పుడును ప్రభువు దిగివచ్చును. ఈ లోకములో ఆవరణ, పరిశుద్ధ, అతిపరిశుద్ధ స్థలములు ఉన్నట్లు, ఈలాగే పరలోకములో ఉన్నవి. పెండ్లికుమార్తె నూతన యెరూషలేములో ఉండును. ప్రత్యక్షపు గుడారములోని తరగతులు, ప్రార్థన మెట్లులోని తరగతులు, దేవాలయములోని తరగతులు గ్రహిస్తే; మోక్షములో భాగములుండును అని గ్రహిస్తారు. ప్రభువు ఎందుచేత మనకు కనబడడు? మాట్లాడడు?

జవాబు: 1. ఆయనకు మనకు ఏదో తగాదా ఉండబట్టి. 2. పాపము లేకపోయినా ఆయనతో స్నేహము కుదురుటలేదన్నమాట. 3. ఆయనతో పరిచయము లేదన్నమాట. (ఎ) పాపము లేకపోవచ్చును (బి) కలహము లేకపోవచ్చును (సి) పరిచయము లేకపోవచ్చును (డి) కాని విసుగుదల, కష్టము ఉండవచ్చు; ఇట్టివి ఉంటే ప్రభువు కనబడుట, మాట్లాడుట అనేది ఉండకపోవచ్చును.

ఆలాగు నూతన యెరూషలేములో చేరు తరగతిలో ప్రభువు మిమ్ములను చేర్చుకొనునుగాక. ఆమేన్.[1]

1. 15.3.1949వ సం॥లో దేవదాసు అయ్యగారు బేతేలు గృహములో చేసిన ప్రసంగము.

# 4. బైబిలు, క్రీస్తు, క్రైస్తవత్వములోని సర్వవ్యాపకత్వము

**దా॥కీర్తనలు 139:8; మత్త. 18:20; ప్రక. 1:8.**

**ప్రార్థన:-** అందరు ప్రభువును తలంచుకొనండి. యేసు ప్రభువా! లోకములో నీమాట ప్రకారము నడిచిన భక్తులు చాలామంది ఉన్నారు. నావకట్టిన నోవహును గురించి ఏమి వ్రాయబడినది? దేవుడు ఆజ్ఞాపించిన అన్ని పనులు చేసినాడు అని వ్రాయబడియున్నది. యెహోషువాను గురించి ఆ మాటే అనగా దేవుడు ఆజ్ఞాపించినవి అన్నియుచేసినాడు అని ఉన్నది అయితే బైబిలు మిషను బైలుపడిన తరువాత 'నీ మాట ప్రకారము చేస్తున్నాను' అని నీ సేవకునికినీవు చెప్పినావు. దానియొక్క అర్థము యుక్తకాలమందు తెలియపర్చుము. అనేకమంది ఉండగా, 'నేను నీ మాట ప్రకారము చేస్తున్నాను' అని నీవు చెప్పిన నీ మాటను నీ సేవకుడు ఇతరులకు చెప్పితే, వారు ఇతర భక్తులయొక్క తీరు ఎరిగినవారై ఎట్లు నమ్మగలరు? నా తీరు ఎరిగినవారు ఎట్లు నమ్మగలరు? ఈ నీ మాటయొక్క అర్థము నీ సన్నిధాన వర్తులకు తెలియపర్చుము. ఇప్పుడు మేము కొన్ని మాటలు చెప్పుకొనబోవుచున్నాము గనుక సహాయము చేయుము ఆమేన్.

నేటి సాయంకాల వర్తమానము దేవుడు సర్వవ్యాపి. దేవుని యొక్క లక్షణములలో ఇది ఒకటి. దేవుడు సర్వవ్యాపి. తక్కిన లక్షణముల గురించి ఇప్పుడు మాట్లాడను. ఈ కాలములో, మన దేశములో మనలను ఇతరులు మూడు విషయములలో నిందించుచున్నారు.

1. బైబిలు తప్పు, 2. క్రీస్తు తప్పు, 3. క్రైస్తవ మతము తప్పు. ఈ మూడు తప్పులలో మీరు చిక్కుకొన్నారు అని వారు అంటున్నారు. ఎందుకనగా (1) బైబిలులో అసహ్యమైన సంగతులు

వ్రాయబడియున్నవి గనుక అది దైవగ్రంథముకాదు. (2) ప్రభువులో అనేకమైన లోపములు ఉన్నవి గనుక ఆయన రక్షకుడు కాదు. (3) క్రైస్తవులలో అనేక పాపములు ఉన్నవి గనుక అది దైవమతము కాదు, వీరు కల్పించుకొన్న మతము అని అంటున్నారు. ఈ మూడు తప్పులు చెప్పుటయేకాక రుజువు పర్చుచున్నారు. పత్రికలు, పుస్తకాలు అచ్చువేసి చల్లివేస్తున్నారు. అవి చదువుకొని కొంతమంది క్రైస్తవులు మతములోనుండి వెళ్లి పోవుచున్నారు. మన ప్రాంతములో 80మంది, మన దేశమంతటిలో 1500మంది (1957వ సం॥నకు మాత్రమే 1500మంది. ఇప్పటివరకు ఎంతమంది వెళ్ళిపోయిరో! ఎన్ని వేలమంది తిరిగిపోయిరో!) వెళ్లిపోయిరి. ఇంతమంది మతములో నుండి వెళ్ళిపోయినను మనకు నొప్పిలేదు.

ఇప్పుడు నా అంశమేమనగా 'దేవుడు సర్వవ్యాపి.' దానికిని, ఇతరులుచూపు పై మూడు తప్పులకు ఏమి సంబంధము?

I. దేవుడు బైబిలు గ్రంథమును ఎప్పుడు వ్రాయించెనో, అది మనము చూడలేదు. కొన్ని వందల సం॥ల క్రిందట వ్రాయబడినది. అయితే అది మనచేతులలోకి వచ్చినదికదా! అక్కడ మోషేచేత, యెహోషువా, సమూయేలుచేత, ప్రవక్తలచేత, సువార్తికులచేత, పత్రికాధిపతులచేత, ప్రకటన గ్రంథకర్తచేత వ్రాయించిన ఆ బైబిలు మన చేతులలోనికి వచ్చినది కదా! గనుక ఈ గ్రంథముయొక్క ఋజువు దేవుడు ఉన్నాడనియేకదా! దేవుడు లేకపోతే ఈ గ్రంథమెట్లు మన చేతులలోనికిని వచ్చినది.

క్రీస్తు జన్మించిన 1500సం॥ల తరువాత వ్రాతలో ఉన్న గ్రంథమును లూథరుచేతిలోపెట్టితే ఆయన అచ్చు ఆఫీసులోపెట్టెను. అప్పటినుండి కోటానుకోట్ల బైబిళ్లు అచ్చుపడినవి. అయ్యగారి చిన్నతనములోనే 'కోటానుకోట్లు బైబిళ్ళు అచ్చువేసిరి' అని పత్రికలలో చదివెను. అప్పటినుండి ఇప్పటికి ఎన్ని కోట్లు అచ్చు వేసియుందురోకదా!

బైబిలు మొదటి రైటరు మోషే. చివరి రైటరు యోహాను. 66 పుస్తకములుగల గ్రంథము మన చేతికి వచ్చెను. మోషేవద్దనుండి లూథరువరకు వ్రాతరూపము వచ్చెను. లూథరు తరువాత అచ్చులోనికి వచ్చినది.

'మోషే నీవు వ్రాయి, యోహానూ! నీవు ముగించు, లూథరూ! నీవు అచ్చువేయించు, బైబిలు సొసైటీవారలారా! 2000 పైగా భాషలలో అచ్చువేసి పంచిపెట్టండి. కొన్ని అమ్మండి అని దేవుడు ఎలా చెప్పినాడో! ఎక్కడ మోషే, ఎక్కడ యోహాను, ఎక్కడ లూథరు, ఎక్కడ బైబిలు సొసైటీ, ఎక్కడ మనము! గనుక అక్కడనుండి ఇక్కడవరకు, దేవుడు వారితో ఉండి ఈ పనులన్ని చేయించుకొంటూ వచ్చాడు గనుక ఆయన మోషే దగ్గర ఉన్నాడు, యోహాను దగ్గర ఉన్నాడు, లూథరు దగ్గర ఉన్నాడు, బైబిలు సొసైటీవారివద్ద ఉన్నాడు. ఇన్ని స్థలములలో, ఇంత సమయము ఎలా ఉన్నారు గనుక ఆయన సర్వవ్యాపి ఆయన సర్వవ్యాపి. అయితే బైబిలుకూడా ఆయన సర్వవ్యాపకత్వము కలిగినదే. ఎందుకంటే ఈ బైబిలు ఎల్లప్పుడు ఉండేది.

మోషేవద్ద, యోహానువద్ద, లూథరువద్ద బైబిలుసొసైటీవద్ద మనవద్ద ఉండేది ఈ బైబిలు గ్రంథము గనుక దానికికూడ దేవుని సర్వవ్యాపక లక్షణము ఉన్నది. అంతేకాక, బైబిలు అన్ని దేశములలోనికి వెళ్లిపోయినది గనుకనే దానికి సర్వవ్యాపకత్వము ఉన్నది. ఇన్ని దేశములలోనికి ఏలాగు వ్యాపించినదో, అలాగే అన్ని భాషలలోనూ వ్యాపించినది. అలాగే అన్ని జనాంగములలో, అన్ని మతములలో వ్యాపించినది. అన్ని కాలములలో, అన్ని దేశములలో, అన్ని భాషలలో, అన్ని జనాంగములలో, అన్ని మతములలో వ్యాపించినది. ఈ బైబిలును హిందువులు కొనుచున్నారు, మహమ్మదీయులు,

బౌద్ధులు, యూదులు, పారసీకులు, నాస్తికులును కొనుచున్నారు. గనుక అన్ని మతములలోనికిని ఈ గ్రంథము వచ్చినది. ఆ లక్షణము దైవలక్షణము గనుక ఇది దైవగ్రంథము. ఈ గ్రంథము చదివి అనేకమంది బాగుపడుచున్నారు. ఇది ఉపయోగకరమైనది. ఇందులో అనాదినుండి అనంతకాలము వరకు ఉన్నది గనుక దేవునివలె సర్వవ్యాపకత్వముగల గ్రంథము. దేవునివలె అన్ని దేశములలో వ్యాపించుటవల్ల సర్వవ్యాపకత్వ గ్రంథము గనుకనే అన్ని భాషలలో వ్యాపించినది.

ఈ గ్రంథము సర్వవ్యాపకత్వముగలది గనుకనే 'అన్ని మతములలో ఒక్క మతమైన మిగిలిపోక, అన్ని మతములలో ఇష్టములేకపోయిననూ కొని చదువుచున్నారు. క్రీస్తుప్రభువు ప్రయాణము చేసినప్పుడు దోనెలో శిష్యులు ఉండిరి. అలాగే ఈ దోనెలో అనగా బైబిలు అనే దోనెలో దేవుడున్నాడు. అనగా సర్వవ్యాపియైన దేవుడు. దేవుడే ఒకచోట ఉండడు. ఆ దేవుడే అంతటా తిరుగును. అలాగే బైబిలు లోకమంతటా తిరుగుచుండెను. అందులో *(బైబిలులో) దేవుడున్నాడు గనుక తిరుగుచుండెను.*

భూలోక, పరలోక భక్తులందరి హృదయములలో వ్యాపించిన గ్రంథము గాన సర్వ వ్యాపకత్వగ్రంథము. వాక్యమును మనస్సులో ఉంచుకోనందున అపార్థము చేసికొనుచున్నారు. గాని హృదయములోనికి దిగనిస్తే అర్థమగును. అప్పుడు అపార్థము చేసికొనుటకు వీలుండదు. దేవుడు చెప్పినది చేసిన నోవహు, విశ్వాసులందరికి తండ్రి అని పేరుపొందిన అబ్రాహాము, దేవుని సన్నిధిలో నుండి గ్రంథకర్తయై, దేవుని ముఖాముఖిగా చూచిన మోషే, రాబోవు ప్రభువు రాజ్యమునకు సూచనగా నున్న రాజ్యపాలకుడైన దావీదు, సజీవముగా పరలోకమునకు వెళ్ళిన హానోకు, ఏలీయా, ఈలాటి పరిశుద్ధుల చరిత్రలు కలిగిన గ్రంథము

దైవగ్రంథముకాకపోతే మరి ఏ గ్రంథము దైవ గ్రంథము కాగలదు? బ్రతుకులో రవంతయైన కళంకములేని యోసేపు చరిత్రగల గ్రంథము దైవగ్రంథము కాకపోతే మరి ఏది దైవగ్రంథము?

జపానులో బైబిలున్నది. కొరియా, చైనా, మంగోలియా, బర్మా, స్పెయిన్, ఇండోచైనా, ఇండియాలోని అనేక భాషలలో బైబిలు ఉన్నది. కాశ్మీరు, పంజాబు, ఒరిస్సా, బెంగాల్, ఇటలీ, గ్రీకు, రొమేనియా, ఆస్ట్రియా, హంగరి, పోలెండు, జర్మనీ, హాలండు, డెన్మార్కు, బెల్జియము, ఫ్రాన్సు, స్పెయిన్ దేశాలు. ఇంగ్లాండు, పోర్చుగల్, ఫిన్‌లాండ్, రష్యా, నార్వే, స్వీడన్, ఇంగ్లాండు, స్కాట్లాండ్, నెదర్లాండు, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, మెక్సికో, కాలిఫోర్నియా, కెనడా, టండ్రా ప్రదేశము గ్రీన్‌లాండ్, అలస్కా బ్రెజిల్, కొలంబియా, ఆఫ్రికా, అల్జీరియా, లిబియా, ఈజిప్టు, సూడన్, లైబీరియా, మెడగాస్కరు, ఆస్ట్రేలియా. మొ॥న అన్ని దేశములలో బైబిలు ఉన్నది.

అలాగే గుంటూరులో జరిగే మీటింగులో బైబిలు ఉన్నది గనుక దైవగ్రంథము సర్వవ్యాపి. అన్ని చరిత్రలను, అందరిని మించిన క్రీస్తుచరిత్రగల గ్రంథము దైవగ్రంథము కాకపోతే మరి ఏ గ్రంథము దైవగ్రంథము ఏ దైవగ్రంథము ఇట్లు బైబిలువలె సర్వవ్యాపియైనట్లు ఉన్నది? మనకు చెప్పకుండ బైబిలు వచ్చెను. అలాగే ఆయనకూడ చెప్పకుండా వస్తాడు. ఆయన సర్వవ్యాపి గనుక ఆయన పుస్తకములు సర్వవ్యాపి. సర్వవ్యాపియైన దేవుని ఎవరు తుడుపుపెట్టగలరు? సర్వవ్యాపి గ్రంథమును ఎవరు తుడుపు పెట్టగలరు? అట్లుచేయుటకు ప్రయత్నిస్తే వారిని వారే తుడుపుపెట్టుకొందురు. ఉదా:- ఒక అగ్ని గుండమును తుడుపుపెట్టవలెనని ప్రయత్నిస్తే వారే

తుడుపుపెట్టబడుదురు. దేవుడు, తన్ను ఎదిరించువారికి అగ్నిజ్వాల; ఎదిరించనివారికి దీపకాంతి, వారి మార్గమునకు వెలుగై ఉన్నాడు.

II. **క్రీస్తు దైవావతారము:-** బైబిలులో మొదటిమాటగా దేవుని పేరు ఉన్నది. గాన అది దైవగ్రంథము. క్రీస్తు అవతార పురుషుడు గాన దేవుడు. అనగా దేవునియొక్క అవతార పురుషుడు గాన దేవుడు. ఎంత దేవుడైననూ మనకొరకు మనిషి అయినాడు గనుక ఆయనలో దైవత్వము పోలేదు. ఉదా:- ఒక కాలేజి ప్రొఫెసర్ తన డ్రస్సుమార్చి సామాన్య డ్రస్సువేసికొని మనతోపాటు నేలపై కూర్చుంటే, ఆయన గొప్ప తనము పోవునా? పోదు. అలాగే దేవుడు ఎంత మనిషియైన దేవుడు కాకపోయినాడా?

బైబిలు గ్రంథము ఎంత మన కాగితమైననూ, మన సువార్తయైననూ, మన మనుష్యులే వ్రాసిననూ, మనచేతిలో ఉన్ననూ, మనము క్రిందపడవేసిననూ, ఎక్కడ ఉన్ననూ, బల్లపైపెట్టిననూ, అక్కడ ఉన్నపెట్టెలో పెట్టిననూ, దానిలోని కొన్ని కాగితములు చినిగిపోయిననూ; దాని గౌరవము ఎక్కడికి పోతుంది! దైవగ్రంథము కాకపోతుందా! అలాగే దేవుడు మనిషైతే మాత్రము; ఆయన మనుష్యులలో ఉన్ననూ, ప్రయాణముచేసిననూ, మనిషివలె ప్రవర్తించిననూ, దేవుడు కాకపోయినాడా! పరలోకములో ఎక్కడో ఉండే దేవుడు, మన లోకమనే ఇంటికి వచ్చినాడు గనుక ఆయన దేవుడు కాకపోతాడా? రూపానికి మనిషి స్థితి, పనికి దేవుడు అయిన ఆయనను మనము మ్రొక్కిన యెడల ఆయన కళ మనకు వచ్చును. బైబిలుకు దైవ వ్యాపకత్వము వచ్చినదా? రాలేదా? అలాగే మనకును ఆయన దైవవ్యాపకత్వము, వచ్చును.

**III. క్రైస్తవమతము: –** బైబిలు వ్రాయించినదేవుడు స్థాపించిన మతమే క్రైస్తవ మతము. పరలోకమునుండి భూలోకమునకు నరుడుగా వచ్చిన క్రీస్తుప్రభువు తన ప్రాణము ధారపోసిన మతము గనుక అది ఎంత పాపాత్ముల మధ్యలో ఉన్నప్పటికిని దైవమతము కాకపోతున్నదా? క్రీస్తు ప్రభువు మనిషిఅయినా దేవుడు కాకపోవునా? అలాగే దైవమతము పాపులమధ్య ఉంటే మాత్రము దైవమతముకాదా?

బయట ఉన్న గత్తరమీద, బండమీద, అసహ్య స్థలముమీద ఎండపడిన ఆ ఎండ ఎండకాకపోయినదా? అలాగే పాపాత్ములమధ్య క్రైస్తవ మతమున్న మాత్రమున అది పాపమతమై పోతుందా? దైవమతముకాదా! దైవమతమే. గనుక అందరు దానిలోనికి రావలెను. నరసంకల్పన మతము అయిన అందిరికి నమ్మకము ఉండదు. బైబిలు దైవసంకల్పన, క్రీస్తు దైవావతారము, క్రైస్తవమతము దైవస్థాపన మతము గనుక బైబిలు చదువుకొనవలెను, క్రీస్తుప్రభువు రక్షకుడని నమ్మవలెను, ఈ క్రైస్తవ మతము ఈయన మతము అని అనుకోకుండ ఇందులోకి రావలెను ఈ మూడిటిలో ఎక్కడ ఏ దోషములేదు. వ్రాత చింపినంత మాత్రమున అది 'కాదు' అనగలరా?

క్రీస్తుప్రభువు సిలువమీద పాపులచేతిలో పడి, చనిపోయినంతమాత్రము దేవుడు కాకపోయినాడా! అలాగే క్రీస్తు మతస్థులలో కొందరిలో దోషములున్న మాత్రమున అది దైవమతము కాకపోయినదా? పెద్ద ఆసుపత్రిలో 150మంది రోగులు ఉందురు. క్రొత్తవారు లోపలకు వెళ్లిన ముక్కుమూసికొంటారు అందుచేత అది చెడ్డదా? మంచిదికాదా? మంచిదేకదా! ఎవరో ఇద్దరు ముగ్గురు రోగులు, డాక్టర్లు చెప్పినట్లు మందు తీసికొని నోటిలో పోసికొనక, చెప్పినట్లు చేయక బక్కెట్టులో పోసినందువలన చనిపోయిరి. అంతమాత్రమున ఆసుపత్రి చెడ్డది కాదుకదా! క్రీస్తు మతములో ఎవరో ఇద్దరు ముగ్గురు చెడిన

యెడల అది దైవమతము కాదు అంటారా? చెడగొట్టినది అని అంటారా? గనుక న్యాయమాలోచించి "బైబిలులోగాని, క్రీస్తులోగాని క్రైస్తవ మతములోగాని ఏ లోపములేదు, ఏ దోషములేదు" అని గ్రహించవలెను. గనుక వాటిలో దోషమున్నదనే వారిదే దోషము. ఒక్క బైబిలును గురించి రోజంతా చెప్పుటకు సరిపడిన సంగతులున్నవి. క్రీస్తుప్రభువు వారినిగూర్చి వారమంతా చెప్పుటకు సంగతులున్నవి. మతమును గురించి నెలంతా చెప్పు సమయమున్నది.

మీకు తెలిసినట్లు నాకును ప్రభువును గూర్చిన సంగతులు తెలుసు. మూడు దినములు సాక్ష్యములు చెప్పిన తరుగలేదు. లోకములో ఉన్న క్రైస్తవులను చెప్పమంటే లోకాంతము వరకు ఉండును. అంతమంది చెప్పలేరు. సమయములేదు. బైబిలుకు, క్రీస్తునకు, మతమునకు అంతములేదు. "ఏమి బాబు మా అబ్బాయి వచ్చి నెల అయినది, వచ్చి ఇప్పటికి బాగుపడలేదు అని డాక్టరును అన్నది. 'మరి ఏమంటావు!' అని డాక్టరుగారు అంటే తల్లి ఇంటికి తీసికొని వెళ్తాను అన్నది. ఆసుపత్రిలో ఉన్నవారు బాగుపడకపోతే, ఇంటివద్ద బాగుపడునా? గోతికి బాగుపడును ఇక్కడ బాగుపడని వాడు ఇంటిలో బాగుపడునా? ఇప్పుడు బాగుపడకపోతే, ఇంటివద్ద బాగుపడునా? సమాధికి బాగుపడును.

క్రీస్తుమతములోకి వచ్చినవాడు ఎప్పటికైనా బాగుపడును. మతములో ఉన్నాడు అనగా ఆసుపత్రిలో ఉన్నాడు గాన ఇంకొక నెలకైన బాగుపడును. మతములో ఉన్నాడు గాన బాగుపడును. మతము విడిచిన అతని గతి ఏమగునో అతనికే తెలుసును. ఈ మూడు (బైబిలు, క్రీస్తు, క్రైస్తవమతము), శత్రువులు ఎత్తిచూపించిరి గనుక చెప్పుకొనవలసి వచ్చినది. వారు ఎంత మేలు చేసినారో, అన్ని దేశములలోని మతములను గూర్చి అడగవలెను. వారికే జవాబు ఉండునో! ఎవరైతే

గ్రంథములో, క్రీస్తులో, మతములో దోషములేదు అని వచ్చి బాప్తిస్మము పొంది, బైబిలులో ప్రవేశించి, క్రీస్తు చెంత చేరి, క్రీస్తు సంఘములో ప్రవేశించుదురో వారు, చనిపోయిన తరువాత మోక్షములో ప్రవేశిస్తారు. రాకడవరకు ఉగ్గబెట్టుకొని ఉంటే, రాకడ మేఘములో నూతన యెరూషలేము విందులో ప్రవేశిస్తారు. వెయ్యి సం॥లలో అన్ని స్థలములకువచ్చి సువార్త ప్రకటిస్తారు. బంగారు శరీరముతో బోధిస్తారు. వారికి ఎండ, చలి, ముండ్లు, బంద, గత్తర, చెదర తూలుడు, చెమట, పురుగులు, మొరిగే కుక్కలు ఉండవు, కరిసే పాములుండవు. భూలోకమంత రాజఠీవితో తిరుగుదురు. అప్పుడు వారికి సముద్రము, నది, కొండలు, దయ్యములు అడ్డురావు దయ్యాలు బంధకములలో ఉండును. అటువంటి రాజ్యసహవాస భాగ్యము కావలిస్తే ఇపుడే క్రైస్తవ సంఘములోనికి వచ్చుటకు సిద్ధపడండి.

సంగతి గ్రహించకపోవుట, ఆలోచించకపోవుట, సరిగా మాటలాడకపోవుట, తిట్టుట, కొట్టుట, చంపుట, అసూయపడుట, ఒకరిని అల్లరిచేయుట, దొంగతనములు, అబద్ధములు; ఇవన్నియు దుర్బుద్ధులు. బైబిలు చదువకపోవుట ఒక దుర్బుద్ధి. బైబిలు సరిగా పూర్తిగా చదువకపోవుట మరొక దుర్బుద్ధి. నీకొరకు ప్రార్థించి ఇతరుల కొరకు ప్రార్థించకపోతే, అది ఇంకొక దుర్బుద్ధి. **నీ నోట్సులోవి ఇతరులకు చెప్పకపోతే అది గొప్ప దుర్బుద్ధి,** దైవ ఉపకారము తలంచుకొని స్తుతించకపోవుట మరొక దుర్బుద్ధి. ఇన్ని దుర్బుద్ధులు పెట్టుకొని రాకడకు సిద్ధపడుట ఎట్లు? దయ్యములు దూరముగా ఉన్ననూ, ఇవి దయ్యములువేసే బాణములు. పిట్ట చెట్టుపైనున్ననూ, మనిషిక్రింద ఉండి బాణముతో కొట్టును. అట్లే దయ్యములు క్రింద ఉండి బాణములు వేయును దూరముగా ఉండివేయును అప్పుడు రాకడకు ఎట్లు సిద్ధపడగలరు? పెండ్లి చేసికొనే పెండ్లికుమారుడు,

పెండ్లికుమార్తె పెండ్లికి ఒకరినొకరు ప్రేమించుకొంటారా? పెండ్లికూతురు తలవంచుకొంటే అది ప్రేమ. అలాగునకాకుండా లోకమునుబట్టి నడిచిన యెడల అనగా లోకమును అనుసరించిన ఆ ధన్యత పోవును. తల్లిమీద పిల్లకు ప్రేమ ఉండునా? అట్లు ఉంటే రాకడకు సిద్ధపడగలము. మీరు ఎన్ని జయించిననూ, తండ్రియెడల ప్రేమలేకపోతే రాకడకు వెళ్లలేరు.

ప్రభువు చెప్పినది: 'దేవుని ప్రేమించండి. పొరుగువారిని ప్రేమించండి' అన్నారు. ఈ క్రమమే లేకపోతే ఎన్ని పాపాలు జయించినా, బైబిలు కంటతచేసినా, భాషలు మాటలాడినా, దర్శనములు ఎన్ని వచ్చినా, ప్రేమ లేకపోతే లాభములేదు. గణగణ మ్రోగు తాళమువలెనుందుము, అని 1కొరింథి. 13లో పౌలు వ్రాసెను.

**ప్రార్థన:-** యేసుప్రభువా! బాప్తిస్మము పొందవలెనని నీవు చెప్పినావు. బాప్తిస్మము ఇచ్చే అధికారము నీ శిష్యులకు ఇచ్చావు గనుక ఇప్పుడు కొందరికి ఇస్తున్నాము. వారు 'ఇప్పుడు నమ్ముచున్నాము' అంటున్నారు. ప్రభువా! అది నీకే తెలుసు. మేము ఇస్తుంటే, నీవు ఇచ్చినట్లే అని నమ్మే కృప దయచేయుము. వారు బాప్తిస్మమునకు సిద్ధమైనట్లు, రాకడకుకూడా సిద్ధమగునట్లు కృప దయచేయుము. కడవరకు స్థిరముగా వెనుకకు తిరిగిపోకుండా స్థిరముగా ఉండేట్లు దీవించుమని వేడుకొంటున్నాము ఆమేన్.[1]

---

1. 22.3.1957వ సం॥లో దేవదాసు అయ్యగారు, శుక్రవారం కాకాని స్వస్థిశాలలో చేసిన ప్రసంగము.

Bible Mission HQ Guntur

# 5. లూకా వ్రాసిన ప్రభువు చరిత్ర

## లూకా. 1:1-5.

పూర్ణ రక్షకుని చరిత్ర ఆలకించుటకు వచ్చిన ప్రియులారా! నేటిదిన వాక్యధ్యానముద్వారా దేవనరుడైన ఆ దేవలోక రక్షకుని దీవెనలు మీకు అందునుగాక! ఆమేన్.

**ప్రార్థన:-** మా ప్రియుడవైన త్రియేక జనకా! మేము మరొకమారు పరిశుద్ధ వారమున సమావేశమైతిమి, స్తోత్రము. ప్రభువు జీవిత చరిత్రను నేర్చుకొనుచున్నాము. మాకు సహాయము దయచేయుము. మాతో మాట్లాడుము, క్రొత్త వారితో మాట్లాడుము. యేసుప్రభువు చరిత్రకు మించిన చరిత్రగాని, ఘనమైన చరిత్రగాని ఇంకొకటిలేదు. మాకును లోకజ్ఞానము మరియు ఆత్మజ్ఞానము నుండి నేర్చుకొనుచున్నాము. ఎక్కువగాను, క్రమముగా నేర్చుకొననైయున్నాము గనుక ప్రతి ఆదివారమున నేర్పించుము. దూతలను కావలియుంచి దయ్యములను వెళ్ళగొట్టుము. నీవు ఒకసారి- 'నేను లోకమునకు వెలుగైయున్నాను' అన్నావు. వెలుగువల్ల చీకటి ఎట్లు తెలియునో మంచి, చెడ్డ వస్తువులుకూడా అట్లే తెలియును గనుక నీ వెలుగువల్ల ఏది మంచిదో ఏది చెడ్డదో నేర్పించుము. నీ వెలుగువల్ల జ్ఞాననేత్రము వెలిగించుము. అప్పుడు ఈ కంటికి వెలుగు కనిపించును.

మానవుడు తన జ్ఞానమువలన ఎన్నో పనులు కనిపెట్టినాడు. నీవు నీ వెలుగువల్ల నీ చరిత్రలోని దివ్యాంశములను నేర్పించుము. ఈ నేత్రములు బైబిలును చూచునట్లు, నీ వెలుగువల్ల మహిమ సంగతులు చూపించుము. నీకు తెలిసిన సంగతులెత్తి ఎమ్మాయి శిష్యులతో మాట్లాడగా, వారి మనస్సాక్షి కదిలి అజ్ఞాన భీతి, అవమానము కదిలింపబడి వారి

హృదయములలో మంటమండెను. నీ గద్దింపువల్ల హృదయము కరిగిపోవుటనుబట్టి వారి హృదయములో మంట పుట్టెను. నీ చరిత్రవల్ల మా మనస్సాక్షి కదిలింపబడునట్లు వర్తమానము అందించుము, పేతురు మూడువేలమందికి బోధించగా, వారి మనస్సాక్షిని నీ చరిత్ర వృత్తాంతము కదిపివేసినది. గనుక వారు హృదయములో నొచ్చుకొన్నారు. అలాగే మా మనస్సాక్షినికూడా కదిలింపుము. ఎండలో ఉంచిన జ్ఞానము, మా మనస్సాక్షి కఠినము గనుక మా మనస్సాక్షిని కదిలింపుము. కొందరు అపోస్తలులు మాట్లాడునపుడు మందమతులారా! అని గద్దించి మనసును కదిపినట్లు, నీ చరిత్ర సందేశములోని గద్దింపువలన అజ్ఞానముపోయి తగిన జ్ఞానము 1) వచ్చును. 2) మనస్సాక్షి మరియు మనస్సు మారును. 3) విశ్వాసమునకు వృద్ధికలుగును. ఈ మూడు రకములవల్ల మేలులు కలుగును.

గలిలయపై నీవు నడుచునపుడు, నీ శిష్యులు నిన్ను భూతమనుకొన్నారు. దేవుని, ప్రభువును, గురువును, అద్భుతకరుని, భూతమనుకొన్నారు. అయ్యో! ఎంత విచారము! అట్లే కొందరు తప్పుడు దర్శనముల ద్వారా మంచివారిని చెడ్డవారని, మంచి విషయములను చెడ్డ విషయములని, సత్య విషయములను అసత్య విషయములని; విశ్వాసులను, అవిశ్వాసులని అనుకొనేవారుకూడా కలరు. మాలో ఎవరునూ అట్టి తప్పుడు దర్శనమువల్ల మోసపోకుండా చేయుము. దూతలను దయ్యములని, నిన్ను భూతమని, పరలోక పరిశుద్ధులను దయ్యాలనుకొనే దర్శనము రాకుండా చేయుము. నీ ప్రత్యక్షతను, విశ్వాసమును వెలిగించుము. యేసుప్రభువా! నీవు పరలోకమునకు వెళ్లిన పిదప, నీ భక్తులు కొందరు నీ చరిత్ర వ్రాసిరి. వాటిలో కొన్ని

లోపములున్నవి. లూకా సత్యము వ్రాసెను. సువార్తికులు సత్యము వ్రాసిరి. ఇతర పుస్తకములతో మాకు పనిలేదు. సువార్తికులు వ్రాసిన సత్యవార్తను చదివి, నీ రాకకు సిద్ధపడు కృప ఇమ్ము.

ఒకప్పుడు జమ్ము మొలిచిన స్థలములలోను, అడవిలోను నివాసమున్న మనుష్యులు వచ్చి, తమ్మును పంపిన తమ గురువైన యోహానుగార్కి ఏమి చెప్పవలెనని అడుగగా; మీరు ఏవి కండ్లతో చూచి, చెవులతో విన్నారో అది చెప్పమన్నావు. అలాగే మా పూర్వికులు చెప్పినవి వేము విన్నాము. స్వయముగా ఆ వాక్యము చదువుచున్నాము. జ్ఞానముద్వారా విశ్వాసము కలిగి, ప్రత్యక్షతద్వారా ఏమిచూచుచున్నామో, అదే నమ్ము కృప ఇమ్ము. మేము ముందు నీ వాక్యములోనుండి బయలుదేరు వర్తమాన స్వరాలు చూచితిమి. గనుక ఆ నీ మాటలను ఇతరులకు అందించగలము. అట్టి కృప మాకు అందరికి అనుగ్రహించుము. నీ దివ్యచరిత్ర ప్రారంభాంశములయందు నీ కృప అనుగ్రహించుము.

నీవు బేత్లెహేములో పుట్టినప్పుడు మేము పుట్టలేదు. కొండ ప్రసంగములో మేము లేము. నీవు మృతులను బ్రతికించినపుడు మేము లేము. సిలువ చరిత్ర, మరణ చరిత్ర, పునరుత్థానములో మేము లేము. ఆరోహణమప్పుడు మేము లేము గాని పూర్వికులకు మాకు తగివచ్చే మాట ఒకటి అన్నారు. అదేమనగా ***"చూచి నమ్మిన వారికంటె చూడక నమ్మినవారు ధన్యులు"*** దీనినిబట్టి మేము సిద్ధపడే కృప దయచేయుము. ఒకరాజుగారి గృహమునకు వెళ్ళుటకు; తెలిసిన వారు ఎవరైనా ఒకరు తీసికొనివెళ్లితే వెళ్లగలము. అట్లే నీ ఆత్మద్వారా నీవు మమ్మును నడిపించుము. శాంతి, కాంతి, ధర్మము, మర్మములు మాకు తెలియపర్చి నడిపించుమని వేడుకొనుచున్నాము ఆమేన్.

ఈ దినము దేవుడుగాయున్న ప్రభువు కథ కాదుగాని, మనిషిగా వచ్చిన మనిషిగూర్చి వివరించుదును. 1. ప్రభువును దేవుడైయున్న కథ, 2. ప్రభువు మనిషై పుట్టిన కథ, 3. ప్రభువు బోధించిన కథ, 4. ప్రభువు రోగులను బాగుచేసి దయ్యములను వెళ్లగొట్టినకథ, 5. చనిపోయినకథ, 6. తిరిగిలేచినకథ 7. పరలోకమునకు వెళ్ళిన కథ, 8. తిరిగివచ్చే కథ.

షరా:- ఆయన మనలను తీసికొని వెళ్లుటకు అదునుమీద ఉన్నాడు. 1) ఆయన మనిషి గనుక చావగలిగినాడు. 2) ఆయన దేవుడు గనుక లేవగలిగినాడు. ఇవి ఆయనలోని రెండు రూపములు.

యేసుక్రీస్తు ప్రభువు 1. దేవుడైయుండుట, 2. మనిషైయుండుట, దేవుడు మనిషైయున్నాడు గనుక మనలను రక్షించెను. పాట:- యేసుని ప్రేమనే నెంత వర్ణింప ఆయన ప్రేమను! ముప్పది మూడున్నర సం॥లు ఉన్న ఆయన ప్రేమను వర్ణింపలేము. చాలామంది ఆయనను చూచిరి. ఆయన మాట వినిరి. ఆయన వెళ్ళిపోయిన తరువాత పరమభక్తుడైన లూకా క్రీస్తువారి కథ అంతా ఎరిగినాడు. ఈ లూకా లోకమునకు అవసరమైనవి దేవుని ఆత్మ ప్రేరేపణద్వారా పుట్టుకనుండి ఆరంభించి చివరివరకు వ్రాసెను. ఎవరైనా ఒక పుస్తకము వ్రాస్తే ఎక్కడో మద్రాసులో ఉండేవారి పేరుమీద అంకితము చేస్తారు. లూకాయు తన స్నేహితులపేరున అంకితము చేసెను. ఆయన పేరు థియోఫిలా. ఇది గ్రీకు భాష తెలుగులో 'దేవ ప్రియుడు' లేక దేవునికిష్టుడు, గొప్పవాడు అని అర్ధము.

ఉదా:- కాకానిలో జరిగే పని నిజమని ఎవరు వ్రాస్తే బాగుండును? చూచి నమ్మువారైతే బాగుండును. చెప్పేవారు కొన్ని వట్టివి చెప్పుదురు గాని అక్కడపని చేయువారు ఉన్నది ఉన్నట్టు

వ్రాయుదురు. అలాగే లూకా క్రీస్తు సువార్తను బహిరంగపరచియున్నాడు. అంకితము థియోఫిలాకని, సువార్తయైతే అందరికని వ్రాసెను. ఇంకొకమాట వ్రాసినాడు. తరచినానని వ్రాసినాడు. వరుసగా వ్రాసినాడు. ప్రభువు చరిత్ర వ్రాసిన గొప్ప భక్తుడు. లూకాతో సమానమైన భక్తులెవరనగా మత్తయి, మార్కు, యోహాను. ఈ నలుగురును ప్రభువుకు దగ్గరగాయుండి ఎరిగినవారు గాన ప్రభువు చరిత్ర వ్రాసినారు. ఈ నలుగురు వ్రాసిన వ్రాతలకు సువార్తలని పేరు. ఇవి బైబిలులోనే యున్నవి. ఇవి క్రీస్తువారి పూర్ణచరిత్రను క్లుప్తముగా బైలుపర్చుచున్నవి. వీరు అందరూ దైవప్రేరేపణతోనే వ్రాసిరి.

ఉదా:- వ్రాయుటకు లూకా యున్నాడు. అతడు వ్రాయుటకు ఆరంభించెను. ఒక సంగతి జ్ఞాపకము వచ్చివాటిని వ్రాసెను. వ్రాయుటకు కలము సాగలేదు. కొంత సమయం తరువాత ఇంకొకటి జ్ఞాపకమునకు వచ్చెను, అపుడు వాటిని వ్రాసెను. అలాగే తన సువార్త అంతా వ్రాసెను. మధ్యలో ఆపుదల ఎందుకనగా మంచి సంగతేగాని అది లోకమునకు అవసరమైనదికాదు. ఆ నలుగురు వ్రాసినది చరిత్ర వంటిది. ఎవరైనా వ్రాయవలెనన్న అంతకన్న ఎక్కువైనది వ్రాయలేరు. అంతకన్న తక్కువైనది వ్రాయలేరు. ఆయన బ్రతుకులో జరిగినది జరిగినట్లు లూకా వ్రాసెను. గనుక ఆయన దేవప్రియుడని అర్ధము చేసుకున్నారు. డిక్షనరీలను బట్టి పేరుల అర్ధము తెలిసికొనగలముగాని చరిత్ర వ్రాయలేము. అయ్యగారు ప్రభువు ఎక్కడ పుట్టినాడని ప్రశ్నించగా పైకిచూచిరి. గనుక బెత్లేహేము పైనున్నదని కొందరనుకొందురు.

లూకా 1:1. లూకా పరిష్కారముగా తెలుసుకొని యున్నాడు. కన్నులారా చూచి తెలుసుకొన్నాడు. ప్రభువు మరణము 30సం॥లకు జరిగినది. అప్పుడు లూకా లేడు. లూకా చిన్నవాడు. మరి

పరిష్కారముగా ఎట్లు తెలుసుకొన్నాడు. తల్లినడిగి తెలుసుకున్నాడు. ప్రతి చిన్న సంగతికూడా అడిగి తెలుసుకొనెను. మరియమ్మ ఎవరు? దూత ఎట్లు వచ్చెను? ఎలీజబెత్తు సంగతులు ఇవన్నీ తెలుసుకొని వ్రాసెను. తల్లినేకాదు. ఇంకా బాగా తెలిసినవారినికూడా అడిగి తెలుసుకొని వ్రాసెను. ఈలాగు తరచి, తరచి వ్రాసినవి మొత్తం 24 అధ్యాయములు ఉన్నవి. లూకా 24:15, 16:20 ప్రభువు తోడుగా ఉన్నాడు. ఎమ్మాయు ఇద్దరి శిష్యులలో లూకా యున్నాడు. ప్రభువు మాటలాడిన విషయములకు అతని హృదయము మండెను.

ఫోటో తీయు ఫోటోగ్రాఫర్ ఫోటో తీసి, ఆరువేల కాపీలు తీయించగా మొదటిదానివలె అన్ని కాపీలుండును. అట్లే లూకా ఉన్నది ఉన్నట్లు వ్రాసెను. ఏమియు మార్చలేదు. తక్కువయుంటే ఎక్కువ చెప్పలేదు. ఎక్కువ ఉంటే తక్కువ చెప్పలేదు. ప్రభువును నలుగురు సువార్తికులు ఉన్నది ఉన్నట్టు ఫోటో తీసివ్రాసిరి. వ్రాసిన నలుగురు సువార్తికులు చనిపోయిరి గాని, వారు వ్రాసిన పుస్తకములున్నవి. అవి చెరిగిపోతూ ఉంటే, ఆ తరువాత వచ్చిన భక్తులు వ్రాస్తూ వచ్చిరి. అది అయ్యగారు చూచిరట.

1805వ సం॥లో బైబిలు సొసైటీలో భక్తులులేచి 3000 పత్రికలు దొరకగా వాటిని బైబిలుగా సరిచేసి అచ్చువేసిరి. నలుగురు సువార్తికులు పరమభక్తులేగాని వారిలో ఒక ఆందోళన కలిగినది. మనము అనకూడదుగాని దేవుడే కలిగించినాడు? మనముపోతే ఈ సంగతులను ఎత్తి వ్రాసే వారెవరు? అందుకనే 'మనముండగానే వ్రాస్తాము' అని వ్రాసిరి. మొదట కాగితములులేవు గనుక చర్మములపై వ్రాసిరి.

వీరు వ్రాసిన కథ- 1. జరిగిన కథ, 2. నిరుకైన కథ, 3. తరచిన కథ, 4. దేవుడప్పగించిన కథ. వారు వ్రాసిన ఈ వివరములను అప్పటి భక్తులందరు చదివి తమ ఇండ్లలో ఉండే పుస్తకముపై వ్రాసిరి.

మత్తయి, మార్కు, లూకా వ్రాసినవి బాగున్నవేగాని చిన్నవాడైన యోహాను వ్రాసినది వేదాంతముగా యున్నది. ఇంటిలోను, గుడిలోను ఈ ప్రకారము ప్రభువు చరిత్ర బైలుపడినది. ఆయన చరిత్ర ఉపకార చరిత్రే గాని క్రీస్తుప్రభువు చరిత్ర పూర్తిగా నేర్చుకొంటే మన కథ మారును. అనగా మన బ్రతుకంతయు మారిపోవును.

ఉదా:- పీర్ల పండుగరోజున డప్పులు వాయించుచుండగా, కుర్రవాడు నిప్పులపై నడుచుచుండగా, ఈ డప్పు హుషారువల్ల పిల్లవాడు మరి హుషారుగా నడుచుచున్నాడు గనుక నడక మారినది. పైగా డాన్స్ చేయుచుండెను. ఒడ్డున పడిపోవునేమో అని చూచువారనుకొనిరి. తానెక్కడ ఉన్నాడో డప్పుల శబ్ధమువల్ల ఆ పిల్లవాడు మరచెను. అట్లే క్రీస్తుప్రభువు చరిత్రవల్ల మన చరిత్ర మారెను. అట్టి మార్పు నేటిదిన వాక్యముద్వారా ప్రభువు మీకు కలిగించునుగాక. ఆమేన్.

**ప్రార్థన:-** ఓ కనికరముగల మా తండ్రీ! నీ కథ మహా గొప్ప కథ. నీ కథవల్ల మా బ్రతుకు, మా తలంపు, మా చూపు, మా రూపు మారును. మా తలపే మారిపోవును. నీ దివ్య చరిత్రవల్ల కలిగే మార్పు మా బ్రతుకులో ప్రవేశపెట్టుము. నీ చరిత్రలో సముద్రము దగ్గర నీ శిష్యులను పిలువగా, నీ మాటవల్ల అంతా వదలుకొని వచ్చిరి. అట్టి నీ చరిత్రవల్ల మేముకూడా అంతా మార్చుకొనునట్లు చేయుము. మమ్మును, మా కూటమును, మా గ్రామాన్ని కాపాడుము. రాత్రివేళ ఎప్పుడు మెళకువ వచ్చినను నిన్నే తలంచుకొనే కృప దయచేయుము. సర్వగండములనుండి తప్పించుమని త్వరగా రానైయున్న యేసు నామమున వేడుకొనుచున్నాము. ఆమేన్. [1]

1. 21.1.1951వ సం॥ ఆదివారం దేవదాసు అయ్యగారు గుంటూరు క్రీస్తు సంఘములో చేసిన ప్రసంగము.

# 6. లేత విశ్వాసము - ముదురు విశ్వాసము

**యెషయా 1:17-19; యోహాను 1:1-5; కొలస్స. 1:15-17.**

నిన్ననేడు నిరంతరము ఏకరీతిగా ఉన్న ఓ దేవా! నీవు దైవగ్రంథములో వ్రాయించిన రీతిగా, మానవులమైన మా మనవులు ఆలకించువాడవని భక్తులయొక్క చరిత్రవల్ల తెలిసికొన్నాము. ఈదినము నీవాక్య ధ్యానముద్వారా ఏలాగు నీ సన్నిధిలో ప్రార్థించవలెనో అట్టి వివేచన జ్ఞానమొసంగుమని క్రీస్తుయేసు నామములో అడిగి వేడుకొనుచున్నాము తండ్రీ ఆమేన్.

దేవుడు అన్ని ప్రార్థనలు ఆలకిస్తాడని, దానికి నెరవేర్పు ఇస్తాడని దేవుని వాక్యము, వివరములనుబట్టి తెలిసికొనుచున్నాము. కాని మన జీవితంలో దాని క్రియ వేరుగా కనిపించుచున్నది. అనుభవమునుబట్టిచూస్తే దేవుడనేక ప్రార్థనలు ఆలకించడములేదు అని అనిపించుచున్నది. ఈ రెండు అనుభవముల మధ్యను విశ్వాసులు నలిగిపోతున్నారు. దేవుని వాక్యములో అన్ని ప్రార్థనలు నెరవేరతాయని ఉన్నది. ఇక్కడ చూస్తే దేవుడు ప్రార్థన ఆలకిస్తాడని ఉన్నది, క్రియకు వచ్చేటప్పటికి దేవుడు కొన్ని ప్రార్థనలు వినుటలేదు అదేమిటి? అని కొందరు లోకస్థులు అనుచున్నారు. దేవుని వాక్యమును సరిగా గ్రహించనందు వలన, సరిగా ఆలకించనందువలన, సరిగా వినందువలన (ఆపసోపాలు) నానా అవస్థలు పడుచున్నారు. ఈ విషయం చాలా అవసరము. మన అనుభవములో నిన్న ఒక సంగతి జరిగినది. ఒక అమ్మాయి 2,3సం॥లనుండి జబ్బుపడెను. ఇక్కడున్నవారు ఆ అమ్మాయిని ధైర్యపరచి ఆనందపరచిరి. వారి ప్రార్థనలనుబట్టి ఆమె జీవించు చున్నది. 'మరణము నీకురాదు' అని

వాక్యమునుబట్టి మీరు బోధించిన బోధ నిజమా? వాక్యము నిజమా? అనుభవము నిజమా? ఇది ఆలోచించగా వీటిమధ్య విశ్వాసి తలతిరిగిపోవుచున్నది. ఈ సమయములో సాతాను వస్తాడు. 'మీ బైబిలు ఏమైనది? మీ బోధ ఏమైనది? మీ ప్రార్ధనలు ఏమైనవి?' అని అంటాడు. అలా అనగానే దేవుడు ఆలకిస్తాడని, బైబిలులోని బోధనుబట్టి మీరు చేసికొనిన తీర్మానము శిధిలమైపోతుంది. అప్పుడు విశ్వాసి 'నా అనుభవ వాంగ్మూలమే నిజమైనది' అని అనుకుంటాడు. ఆలాగున వీటిమధ్యన విశ్వాసి నలిగిపోవుచున్నాడు. రోగి ప్రార్ధన చేసికొంటాడు. సంఘమంతా అతని కొరకు ప్రార్ధన చేస్తుంది. ఆ ప్రార్ధనలకు ప్రత్యక్ష అనుభవ ఫలితం కనబడనియెడల ప్రార్ధనలన్ని కొట్టివేయబడినవా! అని ఆ విశ్వాసిని కొందరు హేళన చేస్తున్నారు. ఒకదరినుండి అవిశ్వాసి, మరియొకదరినుండి అపవాది విశ్వాసిని పట్టుకొంటున్నారు. గనుక ఈ రెండింటిమధ్య విశ్వాసి నలిగిపోతున్నాడు. అవిశ్వాసివచ్చి విశ్వాసిని మీరు చేసిన ప్రార్ధనలు ఏమైనవని అడిగితే, విశ్వాసి నోరు మూసికొనెను. ఇలా విశ్వాసి నలిగిపోతున్నాడు. మీరు చేసికొనిన తీర్మానములో ఏమున్నది? బోధ, గ్రంథవివరణ, ప్రార్ధన, వాంగ్మూలములు (సాక్ష్యములు) ఉన్నవి. దీనిలోనున్న కథేమిటి? మీ తీర్మానము రెండు పాళ్లుగా ఉండవలెను. 1. మీరు ప్రార్ధన చేయకముందు హృదయము శుద్ధిచేసికొనుట, 2. మీ మనస్సులో ఉండే ఇష్టప్రకారము మీ మనోవేదన అంతటినీ కన్నీటిద్వారా ప్రభువుకు ధారపోయండి. 3. ఆ తరువాత తండ్రీ! నీ చిత్తము అని అనవలెను. మీ హృదయము దేవునియెదుట క్రుమ్మరించవలెను. నా చిత్తమేమిటో చెప్పుకున్నాను నీ చిత్తమేమిటో నెరవేర్చుకొందును అని అనవలెను. అలాగున అనిన విశ్వాసికి ఎప్పుడు హృదయములో గొప్ప

సంతోషమున్నది. నా మనస్సులో ఉండే కోరిక యావత్తు తండ్రి ఎదుట కుమ్మరించినాను అనే సంతోషము వచ్చును. విశ్వాసి సన్నిధి గదిలోనుండి సంతోషంగా, అంతా పూర్తిచేసానని సంతోషముతో బైటికి వస్తాడు. దీనిని ముదురు విశ్వాసము అనవచ్చును. నీ చిత్తము చేయలేను అని లేతవిశ్వాసి అంటాడు.

యేసుప్రభువు గేత్సేమనే తోటలో పై రెండు పాళ్లు కలిగియున్నారు. 1. తండ్రీ ఈ గిన్నె నాయొద్దనుండి తొలగించుము. 2. నీ చిత్తమేలాగో ఆలాగుచేయుము. లేత విశ్వాసి ముదురు విశ్వాసియై పోయినాడు కనుకనే సత్యప్రమాణములు చేసాడు. విశ్వాసి తన చిత్తము మధ్యను, దేవుని చిత్తము మధ్యను నలిగిపోతున్నాడు. అంతేకాకుండా అపవాది మధ్యను దేవుని మధ్యను నలిగిపోతున్నాడు. ఈ రెండు తీర్మానముల మధ్య విశ్వాసి నలిగిపోతున్నాడు. అయితే, ముదురు విశ్వాసికూడా ఈ రెండింటిమధ్య నలిగిపోక, ఆయనమీదనే ఆనుకొని ముందుకు సాగిపోవును. ఈ రెండు అధికారముల మధ్య నలిగిపోయిన విశ్వాసి ఏ రంగులో తేలగలడు? 'తాను చేసిన ప్రార్థన నెరవేరలేదు' అప్పుడు విశ్వాసి రెండు వాంగ్మూలముల మధ్యను అనగా అపవాది, అవిశ్వాసుల మధ్యను ఎప్పుడైతే నలిగిపోతాడో, అప్పుడు విశ్వాసి నిజమైన రంగు తేలును. అప్పుడు విశ్వాసి 'దేవుని చిత్తము' అని అనవలెను. విశ్వాసి ఆలాగు అనుటవలన అపవాదికి ఆక్షేపించుటకు సందు దొరకదు. అప్పుడు విశ్వాసి నా చిత్తము నెరవేరలేదు నా తండ్రి చిత్తము నెరవేరినది అని సమాధానము చెప్పవలెను.

ప్రార్థన గదిలో ఒకరంగు, రెండు చిత్తముల మధ్య ఒక రంగు, మూడును నెరవేరిన తరువాత ఇంకొకరంగులోనికి విశ్వాసి

మారుచుండును. అప్పుడు గెత్సేమనేలో ప్రార్థనయైన తరువాత శత్రువులు వచ్చిరి. విశ్వాసికూడా ఇప్పుడు ఆలాగే అనవలెను. ఆ సమయములో తండ్రీ! నీ చిత్తము కావలెనని అనుటకు విశ్వాసి హృదయములో ఏమి కావలెను? విశ్వాసి హృదయములోనికి ఏమి చేరుకొనవలెను? 1. విధేయత, 2. నా ప్రార్థన ముగించాను. నీ చిత్తము ముగించాను నా విధిని పూర్తి చేసినాననే సంతోషము హృదయములో చేరుకొనవలెను. 3. కొన్నాళ్లకు నా ప్రార్థనలన్నీ ముగించాను. ఇన్నాళ్లకు నా ప్రార్థనకు నెరవేర్పు వచ్చినది అని అనవలెను. ఈ మూడు ఏ విశ్వాసియొక్క హృదయములోనున్నవో, ఆ విశ్వాసముగల విశ్వాసియొక్క "నీ చిత్తము" అనే ప్రార్థన నెరవేరినది. ఓ అపవాదీ! ఓ అవిశ్వాసీ! నా చిత్తము నెరవేరలేదు. నా తండ్రి చిత్తము నా చిత్తముగా మార్చుకొన్నందువల్ల నా చిత్తము అనుటకు వీలైనది. గనుక నాకు జయము కల్గినది అని అపవాదిని ఓడించవలెను. విశ్వాసి ఎప్పుడు అధైర్యపడకూడదు. 1) నా చిత్తము 2) దేవుని చిత్తము. నా చిత్తమునకు ఒక శిరస్సున్నది. దేవుని చిత్తమునకు ఒక శిరస్సున్నది. నా చిత్తమునకు జ్ఞానమున్నది. దేవుని చిత్తమునకు, జ్ఞానమునకు అపరిమితమైన జ్ఞానమున్నది. అనగా నా చిత్తమునకున్న జ్ఞానము పరిమితిగల జ్ఞానము. మన జ్ఞానమునకు 10మైళ్ల దూరమున నున్న చెట్లవ్రేళ్లు కనబడువు. దేవుని జ్ఞానమునకు మనిషి జీవితకాల పర్యంతము ఏమి వచ్చునో, అవన్నియు కనబడును. ఆ రహస్యము మనకు తెలియదు. దేవుని చిత్తమునకు అన్నియు తెలుసును. దేవుడు మన మొదటి కోరిక ప్రకారముచేయక రెండవ కోరిక ప్రకారముగా నెరవేర్చును. మనిషికి రెండు వరములు గలవు అవి (1) విశ్వాస

వరము, (2) దర్శనవరము. రెండునూ పవర్ (శక్తి) గలవే. దర్శన వరమునకు రాబోయే సంగతి కనుగొనే శక్తిఉన్నది. విశ్వాస వరమునకుకూడా తెలియును. ప్రార్థన చేసిన విశ్వాసము కలుగును. రాబోయే నెరవేర్పులు తెలిసికొనేది దర్శనము. ఈ విశ్వాసి ప్రార్థన చేసినపుడు వెంటనే రాబోయే సంగతి తెలియును. ప్రభువు రాబోయే సంగతి ముందు తెలియపర్చి, నెరవేర్పు తరువాత తెలియజేయును. జబ్బు బాగుచేయునని తెలియనపుడు ప్రార్థన చేసినా, తెలిసిన తరువాత జబ్బు బాగుచేయకపోయిన పరలోక మహిమకు సిద్ధపర్చి ఆ రోగిని గుణపర్చును. అది చేయుటవలన చిత్తమునకు ఇంకొక చిత్తము, ప్రార్థనలోనుండి ఇంకొక ప్రార్థన వచ్చినది. ఎప్పుడైతే దర్శనములో కనబడునో, "సహింపు దయచేయుము, నీ మహిమకొరకు సిద్ధపర్చుము" అనే క్రొత్త ప్రార్థన విశ్వాసి చేయును. దర్శనవరము ఒకవేళ లేకపోయినా ఫర్వాలేదు. హిజ్కియా ఉన్నాడు, మరణశాసనము వ్రాయబడియున్నది. రెండవ ప్రార్థనలో దర్శనములో నీకు 15సం॥ల ఆయుష్షు ఉన్నదని తెలియబడెను. విశ్వాసి గనుక నమ్మెను.

ఆలాగు నమ్మి, విశ్వాస దర్శన వరములను సంపూర్ణముగా పొందుస్థితి పెండ్లికుమారుడు మీకు దయచేయునుగాక. ఆమేన్.[1]

1. 10.6.1945వ సం॥ దేవదాసు అయ్యగారు రాజమండ్రిలో చేసిన ప్రసంగము.

## 7. దేవుని నిశ్శబ్ద లక్షణము - క్రైస్తవుని స్థిరవిశ్వాసము

## మత్తయి 7:24-27.

క్రీస్తుప్రభుని రాకడకు నిరీక్షించుచున్నవారలారా! ఈదిన వర్తమానముద్వారా ఆయన వాక్యములోని స్థిరవిశ్వాసము అనే రాతిపునాదిపై ప్రభువు మిమ్ములను స్థిరులనుగా చేయునుగాక! ఆమేన్.

బైబిలులో దేవునియొక్క నిశ్శబ్ద లక్షణమున్నది. అందుచేత క్రైస్తవునియొక్క విశ్వాసము దేవుని నిశ్శబ్దమునుబట్టి కదలిపోవచ్చు.

**1. దేవుని నిశ్శబ్దము:-** ఆ విశ్వాసి అనగా ఇసుకపై పునాది వేసిన అవిశ్వాసి- 'సైతాను, అతని దూతలు, పాపములు, వడ్డీ పాపాలు, పాప ఫలితములు, చివర చావు, ఈ మొదలగునవన్నీ జరుగుచుండగా దేవుడు ఎరుగనట్టు ఊరుకొన్నాడు' అని అనును. అదే దేవుని నిశ్శబ్ద లక్షణము, అది అనేకులకు ఆటంకపు బండగా నున్నది (విశ్వాసికి కాదుగాని ఇసుకపై పునాదివేసిన అవిశ్వాసికి మాత్రము ఆటంకపు బండగానున్నది. ప్రసంగి 8:11). దేవుని మీద నేరము మోపుట చాలా సులువు. ఎందుచేతనంటే ఆయన కనబడి అడుగడు గదా!

ఉదా:- (1) ఒక కుటుంబములో ఒకరు చనిపోగా ఆ గృహస్తులు ఏమంటారనగా 'దేవుడు మాకు అన్యాయము చేసాడు. మా ఉసురు పోసుకున్నాడు. మా ఆధారము తీసివేసినాడు' అని అందురు.

(2) ఇంకొక కుటుంబములో కుమారుడు చనిపోగా అతని తల్లి- 'దేవుడు నా కొడుకు యొక్క స్థితి చూడలేక, ఓర్వలేక చంపినాడు' అని అనును. ఇది దేవునిమీద నేరము మోపుట. ఇటువంటి మనసు, క్రియ ఇసుక పునాది వంటిది. అయితే, రాతి పునాది ఏ క్రైస్తవునికి ఉంటుందో, అట్టివానికి దేవుని లక్షణము వలన కదలిక యుండదు.

దృష్టాంతము:– ఒక పంతులమ్మగారిని అయ్యగారెరుగుదురు. ఆమె ఎప్పుడు జబ్బుతోను, బలహీనతతోను ఉండెడిది. అయినను ఆమె విసుగుకొనక. బైబిలు చదువును. తల్లిమాత్రము విసిగి ఎన్నో మాటలు అనేది. అయినను ఆ పంతులమ్మగారు బైబిలు ఎప్పుడూ చదివెడిది. ఇది రాతిపునాది. 'ఒక మనిషి పాపములోపడినాడు దేవుడెందుకో ఊరుకొన్నాడు' అని రాతి పునాది మీద ఉన్న క్రైస్తవుడు అనును. ఒకనికి జబ్బువచ్చినప్పుడు ఇసుకమీద పునాది వేసినవాడు 'దేవుడు అతనికి ఎందుకు జబ్బు రానివ్వాలి? ఆపకూడదా?' అని అంటాడు. విశ్వాసి అయితే, 'వానికి దేవుడు ఇచ్చిన ఆరోగ్యముండగా జబ్బు ఎందుకు తెచ్చుకోవాలి' అని అంటాడు. 'అకాలమరణం ఎందుకు రావాలి? ఆ చావు రాకుండా ఆయుష్కాల మివ్వకూడదా? అని ఇసుక పునాది విశ్వాసి అనగా 'ఎందుకో ఒకందుకు దేవుడు తీసికొన్నాడుగాని అది నీకెందుకు' అని రాతిమీద విశ్వాసి అంటాడు.

రాతిమీద పునాది వేయబడిన క్రైస్తవునియొక్క లక్షణము కూడా నిశబ్ధమే. ఇవన్నిచూస్తు దేవుడు ఊరుకున్నాడు గనుక ఆయన విశ్వాసులు ఆయన గుణము కల్గియుంటారు గనుక వారుకూడా ఊరుకొందురు. ఒకడు పాపములో పడిపోతే అది రాతిపై పునాది వేయబడిన విశ్వాసిచూచి, 'అయ్యో! నీవు పాపములో పడ్డావు 'రా!' నీకొరకు ప్రార్ధన చేస్తాను. ఇకమీదట పాపము చేయకు' అని అంటాడు. అంతేగాని 'నీవు పాపములో పడేటప్పుడు దేవుడు చెయ్యిపట్టుకొని వెనుకకు లాగితే ఎంత బాగుండును? అట్లు చేయనందున దేవునిదే నేరము' అని అనడు. అయితే ఇసుక పునాది విశ్వాసి ఇసుకలో ఎన్ని ఇసుక రేణువులున్నవో అన్నిసార్లు విసుగుకొనును, గాని రాతి పునాది విశ్వాసి అలాగు చేయడు. ఎందుకంటే బైబిలు బాగా చదువును గనుక.

**ఒక దృష్టాంతము:-** రామచంద్రాపురంలో ఒక చాకలి వాడున్నాడు. అతను బట్టలు నెత్తిమీద పెట్టుకొని వచ్చుచుండగా వర్షము వచ్చుచుండెను. దారిలో ఒక పాక కనబడగా తడవకుండు నిమిత్తము దానిలో ప్రవేశించెను. అనుకొనని విధముగా ఆ పాకపై పిడుగుపడగా చనిపోయెను. అప్పుడు ఇసుకమీద పునాదివేసిన విశ్వాసి దేవుడు ఎందుకు అట్టి అకాలమరణము రప్పించాలి? ఆ వ్యక్తిని దేవుడు చావకుండ చేయకూడదా? అనిఅంటే దానికి రాతి పునాది విశ్వాసి- 'అది ఆయన న్యాయలక్షణము. ఆయన ఇష్టము గనుక ఊరుకొన్నాడు' అని అనును. మనలో నేరములుంచుకొని దేవునిపై నేరము చెప్పుదుము (యాకోబు 1వ అ॥ము). అది గొప్ప నేరము.

ఆకాశమునుండి వర్షము వస్తే అది వరదగా ప్రవహిస్తే అది ఇసుకమీదనున్న ఇంటిమీద ప్రవహించగా అది పడిపోయినది. మనిషికి నష్టము కలిగినది. ఆకాశముకంటె ఎత్తుగా పైనున్న దేవునియొద్దనుండి వర్షము వస్తున్నట్లుగా, దేవుని నిశ్శబ్దము పై నుండి వచ్చుచుండగా, వర్షము వలన ఇసుక కరిగిపోవునట్లుగా, ఇసుక విశ్వాసము కరిగిపోవును. వరదవల్ల భూమిమీదనున్న ఇసుక కొట్టుకొనిపోవునట్లు ఇసుక విశ్వాసియొక్క విశ్వాసము కొట్టుకొని పోవును. గాలిలోకమునుండి మరియు దురాత్మలనుండి వచ్చు నిందలు, దూషణలు అనేవర్షము కురవగా, నీటి ప్రవాహమువలె వచ్చు నింద దూషణ ప్రవాహమునకు ఇసుక విశ్వాసము కొట్టుకొనిపోవును. వర్షము మంచిదే, నిశ్శబ్దము మంచిదేగాని వరద మంచిదిగాదు (నిందలు, దూషణలవల్ల విశ్వాసము కరిగి కొట్టుకొనిపోవును). వర్షమువల్ల వరద వచ్చురీతిగా, మనుష్యులవల్ల నిందలురాగా దేవుని నిశ్శబ్దమువల్ల ఇసుక విశ్వాసి విశ్వాసంకూడా కొట్టుకొనిపోవును. వర్షము మంచిదే, దేవుని

నిశ్శబ్దము మంచిదేగాని నింద దూషణలవల్ల మనిషి చెడినాడు. ఎందుకంటే ఇసుక విశ్వాసము గనుక. మంచిదైయున్న దేవుని నిశబ్దమువల్ల కూడా మనిషి చెడును. ఎందుకంటే ఇసుక విశ్వాసము గనుక. నరుల ఆక్షేపణకుకూడా మనిషి చెడును. భూమి మీదనున్న బురదగల వరద మనుష్యులయొక్క ఆక్షేపణకు సమానము.

మనిషి కట్టుకొన్న ఇల్లు పడగొట్టుటకై వాన వరద వచ్చిందా? రాలేదు. అవి వాటి పనిమీద వచ్చినవిగాని పడగొట్టుటకు రాలేదు అయితే వాటి వాటి పునాదుల బలమును బట్టి కొన్ని ఇళ్లు పడితే పడవచ్చు. 1. వర్షము పైనుండి వచ్చింది 2. వరద భూమినుండి వచ్చింది. మనకు వచ్చే శోధనలు; మిత్రులవల్ల, శత్రువుల వల్ల, స్వజనులవల్ల వచ్చే ఆటంకములు దూషణలు, ఆక్షేపణలు. మొదలగునవి వరదతో పోల్చవచ్చును. 1. వర్షము పైనుండి అనగా ఆకాశములోని మేఘములనుండి వచ్చును. 2. వర్షపు నీరు అధికముకాగా వరద భూమిమీదనుండి ప్రవహించును. 3. గాలి తుఫాను అంతటయున్నది. (లోపట, బైట ఉన్నది) ఇది దేనికి గుర్తు అనగా మనస్సులో పుట్టే చెడుతలంపులకు గుర్తు. వర్షము పైనుండి వచ్చే మంచికి గుర్తు.

ఇల్లు = సిద్ధాంతము లేదా మతము లేదా బ్రతుకుదెరువు.

వరద అనగా చెడిపోయిన బురదనీరు. లోకములో మనకు వచ్చే కష్టములకు అవి గుర్తు. ఇవి మూడు కలిసి మన ఇల్లును పడగొట్టును (ఇసుక పునాదైతే మన ఇల్లుపడిపోవును) గాని రాతిపునాదియైతే అవి పడగొట్టలేవు. ఈ రాతిపునాది అయ్యగారికి చాలా ప్రాముఖ్యము.

Bible Mission HQ Guntur

సిద్ధాంతము అనగా:- 1. నేను గదిలోనికి వెళ్తాను, 2. మోకాళ్లూనుతాను, 3. పాపములు ఒప్పుకొంటాను, 4. తీర్మానం చేసికొంటాను, 5. సమర్పణ చేస్తాను, 6. దైవసన్నిధిలో అంశప్రార్థన చేస్తాను, 7. కనిపెట్టుకొంటాను, 8. బైబిలే నాకు ఆధారమైనగ్రంథము, 9. క్రీస్తే నా ఆధారము, 10. పరలోకమే నా గమ్యస్థానము, 11. ఈ సంఘమే నా తర్ఫీదు స్థానము. ఈ 11 అంశములు కలిపితే ఇల్లు అయినది. లేక సిద్ధాంతమైనది. నమ్మిక, విశ్వాసముకూడా ఈ 11 అంశముల కొరకే. ఇవన్నీ ఉన్న మనిషి ఒప్పుకొన్న భక్తుడే. భక్తుడైన మనిషి చనిపోయినపుడు తిన్నగా మోక్షం లభించును. ఒప్పుకొనని మనిషి చేసే పని ఏదనగా, 'ఇవన్ని వట్టిదే' అంటాడు గనుక అతనిది ఇసుకపునాది.

ఇపుడు ఇతర మతస్థులు క్రైస్తవుల దగ్గరకు వచ్చి మరి ముఖ్యంగా నాస్తికులు వచ్చి- "బైబిలంతా వట్టిది, క్రీస్తువారు పుట్టలేదు, క్రైస్తవమతమమంతా అసత్య మతము, దేవుడు లేడు, దయ్యములేదు. మోక్షములేదు, దూతలులేరు, మనిషి చనిపోతే గాలిలో కలిసిపోతాడు" అని నాస్తికులు అంటే నిజమేబాబు అని క్రైస్తవులు అందులో కలిసిపోతున్నారు. ఆలాగు కలసిపోకూడదు. అట్టివారికి ఇసుక విశ్వాసమే.

**రాతిపునాది - స్థిరపునాది:-**

రాతిపునాది కలిగిన విశ్వాసి శ్రమలు పడినపుడు కిరీటముండునా? లేక తీర్పు తరువాత కిరీటముండునా? శ్రమలు పడుచు సహించేటప్పుడే కిరీటముండును. 'అబ్బా! ఏమి శ్రమలు?' అని విసుగుకుంటే, ఆ కిరీటము వెంటనే వెళ్లిపోవును. (దర్శన వరముగలవారు చూస్తే కనబడును). యేసు ప్రభువు నిన్ను సువార్తకు

పంపినపుడు ఫలితము లేనప్పుడు; "ఫలితమున్నదని సంతోషించి స్తుతించవలెను" అదే జయము.

ప్రార్థన:- ఓ తండ్రీ! గాలి వీస్తుండగా ఒకరాయి గట్టిగా విసరితే కొన్ని గజాల దూరమైనా, గాలిని త్రోసికొని దూసికెళ్లును. అలాగే మా కూటముయొక్క బోధలు, ప్రార్థనలు మిక్కిలి కఠినమైన హృదయములలోనికి కూడా దూసికొని వెళ్ళేటట్లు బలపరచి పదునుపెట్టుము. ఆమేన్.

**కిరీటము:-** ప్రభువు నిమిత్తము శ్రమలు పడేవారియొక్క శిరస్సులమీద వారి సహింపు సమయమున మహిమ కిరీటము పడునుగాని విసుగుకొన్నపుడు వెంటనే సింహాసనముయొద్దకు వెళ్ళిపోవును గనుక జాగ్రత్తగా యుండండి. అయితే, మరలా ఆ తప్పు ఒప్పుకొని సహించుటకు ముందుకు సాగి, సహింపనారంభించి సంతోషించితే, అప్పుడు అది మరలా వచ్చును. ఎన్ని పర్యాయములు రాతిపునాది మీదనుండి తొలగిపోతే అన్ని పర్యాయములు ఇసుకపునాదికి వెళ్ళి తిరిగి అన్ని పర్యాయములు మరలా రాతిపునాది మీదికి రావలెను.

**క్లుప్త స్థిర సిద్ధాంతము:-** మనము రాతిపునాది మీద స్థిరపడుట ఎట్లు అనగా 1) ప్రతిదినము బైబిలు చదువుటద్వారా, అందునుండి వర్తమానములు పొందుటద్వారా, 2) ప్రార్థించి జవాబు పొందుటద్వారా, 3) బోధించుటయు, దాని ఫలితము ఎంచుకొనుట ద్వారా, 4) మన ఆస్తి సంఘాభివృద్ధి నిమిత్తమై వ్యయము చేయుటద్వారా, 5) దేవుని ఇంటికి తరచుగా వెళ్లుటద్వారా, 6) ప్రతిదినము హృదయశుద్ధి చేసికొనుటద్వారా ఇట్టివి కలిగియుండుట వలన అసలు పునాదిని స్థిరపరచుకొనుటయై యున్నది.

మనిషి ఏమి చేసినా దేవుడు ఊరుకుంటున్నాడు. దానికి కారణము అయ్యగారు ఈ రీతిగా చెప్పిరి.

1. దేవునికి నిశ్శబ్దమున్నట్టు, 2. బైబిలుకూడా నిశ్శబ్ద లక్షణమున్నది (The Bible is also Silent). నిశబ్ద లక్షణమేమనగా మనకు తెలిసికొనవలెనని కోరిన సంగతులు వివరముగా బైబిలులో లేవు. మనము తెలిసికొనవలెనని శ్రద్ధయున్నదిగాని అవి బైబిలులో వివరముగాలేవు. అందుచేత అభ్యంతరము కలిగినది. అవేవో చెప్పగలరా?

1. యేసుప్రభువు గార్ధభమును విప్పుకొని రమ్మన్నారు. గాని యజమానుని సెలవడుగలేదు. అది ఎందుచేత బైబిలులో లేదు? బైబిలులో లేనిది మనమేలాగు చెప్పగలము? మన సొంత ఆలోచన చొప్పున చెప్పవచ్చునుగాని అది వట్టిది అగును. బైబిలులో తారీకులు లేవుగాని పండితులు ఊహించి చెప్పిరి. దేవుడు బైబిలులో పలానిది ఫలాన తారీఖున జరిగిందని చెప్పి వ్రాయించిన బాగుండును గాని ఆలాగు చేయలేదు. ఉదా:- 1) జలప్రళయము, 2) ఇస్సాకు బలి ఫలానపుడు ఫలానప్పుడు అని ఊహించి వ్రాసిరి. అందుకు ఆధారమున్నది. వాటికి సరియైన తారీకులు లేవుగాని సంవత్సరములున్నవి గనుక బైబిలుకూడా ఆ విషయములో ఏమి చెప్పకుండా నిశ్శబ్దముగా ఉన్నది. ఆదికాండము మొదలుకొని మలాకీ వరకు ఈలాగు అనేక నిశబ్దములున్నవి. అవి చూచి ఇతరులు ఆలాగు ఎందుకు ఉన్నది? అని మనలను అడుగుదురు. దానికి మనమేమి చెప్పగలము? ఎందుచేతననగా బైబిలు నిశ్శబ్దము వహించింది. అయితే క్రీస్తుప్రభువు పుట్టినప్పటినుండి మనకాలము వరకు తారీకులు, సంవత్సరములు, దశాబ్దములు, శతాబ్దములు సరిగానేయున్నవి. తర్వాత ఈ మతాలు ఏలాగు పుట్టినవో వివరముగాలేదు.

1. పారసీక మతము, 2. జైన మతము, 3. హిందూ మతము, 4. బౌద్ధ మతము

ఈ నాలుగు మతాలు ఎప్పుడు వచ్చినవో తెలియదు. బైబిలులోలేదు. అలాగే మహమ్మదీయ మతము. ఆ ముందు నాల్గు మతములు ఎట్లు వచ్చినవో బైబిలులోలేదుగాని ఉంటే మనకు బాగుండేది. కయీను భార్య ఎవరో బైబిలులోలేదు. గాని అందరు ఆ సంగతి అడుగుచున్నారు గాని బైబిలు నిశ్శబ్దముగా ఉన్నది. ఆ వివరమున్ననూ, లేకపోయిననూ, దేవుడు చెప్పిననూ, చెప్పక పోయిననూ రక్షణమాత్రం పోదు. ఆదాముకు హవ్వను ఏలాగు పుట్టించాడో అలాగే కయీనుకు భార్యను పుట్టించాడు అని ఊరకే గుంజులాడుకొంటున్నారుగాని, దేవుని కుమారులు నరుల కుమార్తెలను పెండ్లి చేసికొన్నట్లున్నది. అది ఏమిటో తెలియదు. ఆ విషయములలో బైబిలు నిశ్శబ్ధముగా నున్నది. మెల్కీసెదెకు ఎవరో తెలియదు. ఆయన తండ్రిలేనివాడు, తల్లి లేనివాడు అని చెప్పుచున్నారు. చదివితే పిచ్చిగా ఉంటుందిగాని అది ఎవరికి నమ్మకము! తెలియబడని అనేక సంగతులు బైబిలులోయున్నవి గాని బైబిలు మాత్రము రక్షణ సంకల్పన బైలుపర్చుటకు *వ్రాయబడియున్నది. అంతే గాని మనిషియొక్క సరదాలు తీర్చుటకు వ్రాయబడలేదు.* లెక్కల పుస్తకమైన సంఖ్యాకాండములో, లెక్కలతోపాటు జాగ్రఫీ (భౌగోళిక శాస్త్రము) ఇశ్రాయేలీయులు ప్రయాణించిన స్థలములు, వారు తిరిగిన ప్రదేశములు, విడిదిచేసిన మజిలీల గురించికూడ వ్రాయబడినది. అలాగే బైబిలు రక్షణను గురించి తెలియపర్చుటకు వ్రాయబడినదిగాని సరదా కొరకు గాని, ఆటకొరకు గాని బైబిలు వ్రాయబడలేదు.

I. (1) దేవునికి నిశ్శబ్ధ లక్షణమున్నది. (2) బైబిలుకుకూడ నిశ్శబ్ధలక్షణమున్నది. (3) మనిషికికూడా నిశ్శబ్ధ లక్షణమున్నది. నిశ్శబ్ధమున్నంత మాత్రమున తప్పు అర్ధముచేసికొనరాదు.

II. (1) దేవుడు బైబిలులో దుష్టులయొక్క దుష్కార్యములను గురించి వ్రాయించాడు. అంతేకాదు, భక్తులు చేసిన పాపాలను గురించికూడా వ్రాయించాడు. ఎందుచేత? దేవునికి పక్షపాతములేదు గనుక భక్తులయొక్క పాపములుకూడా జరిగినవి జరిగినట్లుగా వ్రాయించాడు. దుష్టుడైన కయీనుయొక్క పాపమును, సజ్జనుడైన దావీదుయొక్క పాపమును వ్రాయించినాడు గనుక దేవునికి పక్షపాతంలేదు.

(2) వారి వారి పాపములు ఎందుకు వ్రాయించారనగా ***వాటిని మీరు చేయవద్దని జాగ్రత్తకొరకు వ్రాయించాడు*** గాని ఆ ప్రకారము మీరుకూడా చేయండని చెప్పుటకు వ్రాయించలేదు.

(3) 'ఎవరైనా ఏ పాపమైనచేస్తే, నన్ను అడిగితే క్షమిస్తాను' అని ఋజువు పర్చుటకు బైబిలులో పాపాలు వ్రాయించాడు. మరియు అవి వ్రాయిస్తేనేగాని దేవునియొక్క ప్రేమ దేవుని కనబడదు. అనగా ఒప్పుకొంటే పాపమును క్షమిస్తాడు అది ప్రేమ.

(4) 'పాపమును ఒప్పుకొనకపోతే దేవుడు వారిని శిక్షకు అప్పగిస్తారు.' లేక శిక్షకు వదలిపెట్టును' ఉదా: జలప్రళయము అని తెలుపుటకే దేవుడు బైబిలులో ఆయావారి అవిధేయ క్రియలు వ్రాయించారు. ఇది ఆయన న్యాయము. పాపమును ఈలాగు వ్రాయించుటకు, దానికి తగిన శిక్షను వెల్లడి చేయుటకు కారణము ఏమిటి? తన ప్రేమను, తన న్యాయమును బైలుపరచుటకే.

III. (1) గార్ధభమును సెలవు అడగకుండా ప్రభువు ఎందుకు విప్పుకొని తీసికొనిరమ్మన్నాడు? ఆయన దేవుడనని కనబరచుటకు. దేవునికి సృష్టి మీద అధికారమున్నది గనుక ఆయన ఒకరిని అడిగేదేమిటి?

(2) అయినప్పటికిని, ఎవరైనా అడిగితే 'అది ప్రభువునకు కావలెనని చెప్పండి' అని అన్నాడు. ఇందులో ప్రభువుకును, అతినికిని గల సంబంధము అనగా పరిచయము చనువు కనబడుచున్నది.

(3) కాబట్టి యేసుప్రభువు నేను దేవుడను అని అనిపించుకొనక, అనగా ఆ అధికారమునుబట్టికాక మనిషిగా పరిచయము కలిగించుకొన్నానని తెలియజేయుటకు, ఒక స్నేహితునియొద్ద సెలవు అడిగినట్టే, 'ఆ వ్యక్తి సెలవు ఇస్తాడు' అని చెప్పాడు గనుక ఇది ఒక విధంగా సెలవు అడిగినట్టే.

4. 'నాది పొరబాటే' అని ప్రభువు ఎప్పుడును తప్పును ఒప్పుకొనలేదు. ఎందుచేతనంటే ఆయన ఎన్నడును తప్పు చేయనేలేదు. దీనిలో దేవునియొక్క పరిశుద్ధ లక్షణము కనబడుచున్నది. ఆయన ఎంత మనిషిగా మారిపోయినప్పటికిని, ఎంత రిక్తుడుగా అయినప్పటికిని, ఆయన దైవలక్షణమును కొట్టివేసికొనలేదు. ఏమిటా లక్షణము? పరిశుద్ధత = అనగా పాపములో పడకుండా ఉండే స్థితి.

IV. ఒక నిమిషమునకు ముందుగాని, ఒక నిమిషమునకు వెనుకగాని ప్రభువు ఎన్నడును ఏ పని చేయలేదు. ఒక చిన్నపని యైనను చేయలేదు.

ఉదా:- (1) ద్రాక్షారసము అయిపోయినదని తల్లిచెప్పితే, అమ్మా! నా సమయమింకను రాలేదు (నా గడియ ఇంకారాలేదు) అని చెప్పెను. గనుక ఆయన సమయము (టైము) దాటి పోలేదు.

(2) ఎందుకు పస్కా పండుగకు వెళ్లరు? (యోహాను 7:6-11) అంటే తర్వాత అనగా సరియైన టైముకు పండుగకు వెళ్లారు. నా గడియ ఇంకా రాలేదని తన గడియలో ద్రాక్షారసంచేసారు. నా గడియ రాలేదని టైముకు పండుగకు వెళ్లారు. అన్నియు ఆయన టైము ప్రకారం చేసారు.

(3) ఆ యేసుప్రభువు అందరిని రమ్మనుచున్నాడు. అందరి కొరకు వచ్చాడు గనుకనే ఇండియా దేశస్తులను కూడా తన దరికి రమ్మన్నారు గనుక మీరు రాను అని అంటే ఆయన ఏమియు చేయడు నిశబ్దముగా ఊరుకొంటాడు.

V. దేవుడు మనుష్యులేమి పెడితే అది తింటాడా? మనలోకి వచ్చాడు గనుక మనము పెట్టిన ప్రతిది తినాలి. అది సహవాసము.

VI. (1) జీవహింస చేయుట తప్పుకదా! పాపము కదా! ఆరబోసిన ధాన్యమును తినుచున్న కోడి కాలు విరుగగొట్టుట పాపము కాదా? ఈ పాపము అందరిలోను ఉన్నది. (2) చేను మేయుచున్న ఎద్దును కొట్టుట పాపముకాదా? (3) పశ్వాదులకు సరియైన వేళకు సరియైన మేత, నీళ్లు పెట్టకపోవుట జీవహింసకాదా?

VII. మాంసాహారము చేయవచ్చునా?

(1) మనిషి పాపము చేయకముందు జీవరాసులు మనిషి కలిసేయున్నారు. (2) పాపము చేసిన తరువాత జీవరాసులు మనిషిమీద తిరుగబడ్డాయి, అందువల్ల కొట్టాడు గనుక చచ్చినది పడవేయుట ఎందుకు అని తిన్నాడు.

(3) అయితే మనిషి చేయుచున్న పాపములు, దేవుడు పాపములు చేయనిస్తున్న అనగా మనిషి చంపి తినుచుండగా దేవుడు చూచి తిననిస్తున్నాడు. అది దేవునియొక్క నిశబ్దములో ఒక భాగము.

(4) వెయ్యేండ్ల పాలనలో జీవహింసగాని, జంతువులను తినుటగాని, ఉండదు. జంతువులను చంపవలెనను బుద్ధే ఉండదు. మృగములకు మనుష్యులను తినవలెననిగాని, చంపవలెననిగాని యుండదు. ఇప్పుడు జరిగేది జీవహింసగాని అప్పుడు జీవహింసే ఉండదు. (5) చంపడానికి చంపిన దానిని తినడానికి దేవుడు

సెలవిచ్చాడు గనుక వాటినికూడా చంపి తినడానికి అనుమతిస్తున్నాడు. కూరగాయలను కూడా మనము చంపుచున్నాము. మనము నీళ్లు త్రాగునపుడు కంటికి కనబడని సూక్ష్మ జీవులను త్రాగి, జీవహింస చేస్తున్నాము. జీవహింస చేయరాదని చెప్పువారే చీమలను త్రొక్కి జీవహింస చేస్తున్నారు. జైన మతస్థులు నల్లులు, కుడితే అబ్బా అని అంటారు గాని వాటిని చంపరు. నడిచేటప్పుడు కాళ్లకు దూదికట్టుకుంటారు, గాలి పీల్చునపుడు ముక్కునకు గుడ్డ కట్టుకొంటారు. ఇక్కడకూడ దేవుడు నిశ్శబ్దముగానే ఉన్నాడు.

**దేవుని నిశ్శబ్దములోనిదే మరొక అంశము:-**

1. యేసుక్రీస్తు ప్రభువు తనకు మరణము రాకముందే మరణము వస్తే తప్పించుకొన్నారు. అట్లే మనమును తప్పించు కొనవలెను.

2. నజరేతుకు ప్రభువు వెళ్లగా వారు ఆయనను అంగీకరించలేదు గనుక తిరిగివచ్చారు. వారు అంగీకరించలేదు గనుక ఆయన మళ్ళినాడు అట్లే మనమును చేయాలి.

3. మరణ సమయము రాగా పారిపోకుండా తనకు తానే పట్టుబడెను. మీలో ఎవరైనా ప్రభువు చరిత్ర అచ్చువేయవలెనంటే ఈ నిశ్శబ్ద పాఠాలన్ని వ్రాయవలెను. తర్వాత దేవుని నిశబ్దము దేవునియొక్క సమ్మతితో సంబంధము వ్రాయవలెను. (1) కయీను తమ్ముని చంపగా దేవుడు ఊరుకున్నాడు. దేవుడు ఊరుకొన్నాడు గనుక దుష్టులకు సెలవిచ్చినట్లే (దుష్టులకు) Permitted will of God and direct will of God (దైవచిత్తానుసారమైన అనుమతి మరియు దేవుని కొన్ని విషయములలో దేవుని ప్రత్యక్ష అనుమతి సమ్మతిస్తారు. మరికొన్ని దేవుడు స్వయంగా చెప్పుతారు. అది ఒక చిత్తము. ఏలాగంటే మోషే ఐగుప్తీయుని చంపి ఇసుకలో పాతిపెట్టాడు ఇది Permitted will of

God. అనగా దైవచిత్తానుసారమైన అనుమతి. పొదలో దేవుడు మోషేతో ఐగుప్తుకు వెళ్లుము అని చెప్పుట, Direct will God. అనగా దేవుని ప్రత్యక్ష అనుమతి. నేను నత్తివాడ్ని బాబో నేను వెళ్లలేను! అన్నపుడు దేవుడు ప్రత్యక్షంగా  బలవంతము చేసాడు. రహస్యము ఏమనగా అక్కడ ఒకరిని చంపాడు గనుక తిరిగి ఐగుప్తు వెళ్ళితే వారు పట్టుకొని చంపుతారని ఆ భయంవల్ల ఆ విధంగా వంకబెట్టాడు. అయినా దేవుడు మోషేను పంపించాడా లేదా! 1. మోషే చేసినది వధ, 2. మోషే నిలబడినది పొద, 3. దేవుడు చెప్పింది పద, ఇది నిజంగా జరిగిందా? అవిశ్వాసులైన వారికి ఇది ఒక సొద.

రాజుల గ్రంథములో ఏమున్నదంటే (1రాజులు 22:19-22) భూమిమీదికివెళ్లి ఎవరైనా అబద్ధమాడిస్తారా? అంటే ఒక దయ్యము- 'నేను వెళ్లి అబద్ధము ఆడించెదను' అని అన్నది.

దేవుడు ఎందుకు ఆలాగు సెలవిచ్చాడు అంటే అది Permitted will of God అనగా దైవచిత్తానుసారమైన అనుమతి. ఎందుకంటే పాపము చేయవలెనని ప్రయత్నము అక్కడ ఉన్నది గనుక ఆలాగు. సెలవిస్తున్నాడు.

ఈలాగున దైవచిత్తానుసారమైన క్రియలలోని దేవుని అనుమతిని, దేవుని నిశ్శబ్ద లక్షణముగా పరిగణించవచ్చును. పాపము చేయనిచ్చుట, చేయుచుండగా ఊరకుండుట ఆయన నిశ్శబ్ద లక్షణమును వెల్లడి చేయుటకే. మన బ్రతుకులలోని దేవుని నిశ్శబ్ద లక్షణమును గుర్తించి, ఆయన చిత్తానుసారముగా ప్రవర్తించి, శరీరాత్మీయ జీవనములలో వర్ధిల్లు ధన్యత ప్రభువు నేడు మీకందరకు దయచేయునుగాక. ఆమేన్.[1]

1. అక్టోబర్, 9,10,11, 1950వ సం॥ దేవదాసు అయ్యగారు, బెజవాడ, భీమవరంలో చేసిన ప్రసంగము.

# 8. దేవుడు చేసిన విందులు

**దాని. 2:37; మత్త. 7:21,23; ప్రక. 1:12,17. దాని. 3:15.**

క్రీస్తుప్రభుని సంస్కారవిందుకు ఆహ్వానించబడినవారలారా! ఈ విందుద్వారా అసలైన అనుభవవిందుకు ప్రభువు మిమ్ములను ఆయత్తపరచునుగాక! ఆమేన్.

'ప్రభువా! నాకు సహాయము చేయుము' అని ప్రార్థించగా దాని జవాబు ప్రభువు నాకు గాలిలో వ్రాసారు. ఆ తరువాత రాజమండ్రిలో నాకు ప్రభువు ఏ డ్రస్సుతో వచ్చి సంస్కారము ఇచ్చారో, అదే డ్రస్సుతో వచ్చి సంస్కారము ఇచ్చారు. ఆశ్చర్యమేమంటే చప్పున వచ్చి, చప్పున ఇచ్చి, చప్పున వెళ్ళిపోయారు. బల్లలేదు. అదే ఆశ్చర్యము. ప్రభు భోజనము పుచ్చుకొనేటప్పుడు బల్ల ఏర్పాటు ఉండాలి. ఈ రోజు ధ్యానాంశము ఆ క్రొత్త అంశమే.

**దేవుడిచ్చు విందులు:-** ఎ) సృష్టియావత్తు మనకు ఒక విందు ఏలాగంటే మనకు కావలసిన ఎండ, వెలుగు, వర్షము, గాలి, చెట్లు అనగా పండ్లు, ధాన్యము, పశ్వాదులు ఈ మొదలైనవి అన్నియు మనము పుట్టకముందే, దేవుడు బల్లమీద అమర్చిపెట్టియుంచినాడు. ఇపుడు అయ్యగారు చెప్పిన వీటిలో ఏది మనము అనుభవించుటలేదు! అన్నీ అనుభవిస్తున్నాము గనుక అనుభవించేదే మొదటి విందు. 2. మనము వంట చేసికొని సృష్టిలోని పదార్థములను మన తిండిలో ఒక భాగముగా చేసికొనుచున్న ఆహారం, ఇది ఒక విందు. 'మా దినాహారము నేడు మాకు దయచేయుము' అనే ప్రార్థన ఈ సందర్భములో జ్ఞాపకము తెచ్చుకొనవలెను. ఇవన్నియు మన ఆహార పదార్థములే. ఇపుడు మనము తేనె, ఆహారము, అన్నము, కూర, చారు, ఉల్లి, కారము, చింతపండు ఇవన్ని సృష్టిలోనుండి వచ్చినవి. అగ్గిపుల్లలు, మనము త్రాగే గ్లాసు ఎక్కడనుండి వచ్చినది? మనము

భోజనముచేసే, పళ్లెము ఎక్కడిది? సృష్టిలోనుంచి వచ్చినది. పొయ్యిలో నిప్పుపుల్లలు వేసిపెట్టండి, మండుతుందేమో! అది ఊదకపోతే మండదు. గాలి ఎక్కడది? సృష్టిలో లేనిది ఏదియు మనము అనుభవించకుండా ఉండుటలేదు. **ఇవన్నియు మనము విడివిడిగా తెలుసుకుంటే అదే స్తుతి.** అలాగు మనము తెలుసుకొనుట మన తండ్రికి చాలా సంతోషము. మనము విందుకు వెళ్లునపుడు ఈ కూర ఎక్కడది? ఈ లడ్డులు ఎక్కడవి? ఈ కేక్ ఎక్కడిది? అని తెలుసుకొని వారికి థ్యాంక్స్ చెప్పుతాము. ఇక్కడి విందులోనే ఇన్ని రకముల వస్తువులుంటే ప్రభుభోజనములో ఎన్ని ఉండాలి? అయితే, అన్నము ఎందుకు చెప్పండి? నీళ్ళు ఎందుకు? కూర ఎందుకు? అన్నిటివల్ల అన్ని పనులుంటాయి. దేవుడు ఎంత దయకలిగినవాడు! ఈ పాపికి ఇంత దయ చూపించినాడు. అన్యులైన ఇతరులు ఏమి చేస్తున్నారు? దేవుని ప్రేమను విస్మరిస్తున్నారు.

ఖురాన్‌లో ఉన్నది ఏమనగా, "నేను తప్ప వేరొక దేవుడు లేడనియు, ఒక పురుగునైన నేను తప్ప మరి ఎవరు సృజింపలేదు అనియు, నేను నీకు తెలియకుండ ఎన్నో ఉపకారములు చేసినాను కాని నరుడా ఆ సంగతి నీకు తెలియదు అనియు, నేను నిన్ను కోరునది ఒక్కటే, అది ఏమనగా కృతజ్ఞతతో నన్ను స్తుతించాలని దేవుడు చెప్పుచున్నాడని" మహమ్మదీయ మత గ్రంథములో ఉన్నది. మరియు నిద్రకంటే ప్రార్థన మేలు. మహ్మదు అనే భక్తుడు 7గం॥లు ప్రార్థనలో ఉండేవాడు, అలాగే మహమ్మదీయులు దినమునకు 5సార్లు మసీదుకు వెళ్ళెదరు. ఆయన చెప్పినది దినమునకు మూడవవంతు ప్రార్థనలో ఉండవలెను. '*మరియు ఓ దేవా! ఈ వేళ నాకు ఈ భోజనము అనుగ్రహించినందుకు నీకు స్తోత్రము. నీవు అనుగ్రహించినావు అనే తలంపు నాలో ఉన్నది కనుక నాకు ఆకలి*

తీరినది గనుక నీకు వందనములు' అని వారు అంటారు. జర్మనీ క్రైస్తవులు ఎపుడు భోజనానంతరము స్తుతిచేస్తారు మనకు అట్టి అలవాటులేదు. కొంతమంది చెప్పునదేమనగా మేము ప్రార్ధన చేసినపుడే స్తుతిచేస్తాము అని అంటారు. అదికూడా మంచిదే. తేగలు తినేటప్పుడు ప్రార్ధన చేస్తారా? స్తోత్రము అంటాము. అదే ప్రార్ధన. దేవా! వీరిచేత నాకు ఈ పండు ఇప్పించినావు గనుక నీకు స్తోత్రములు. ఇచ్చినవారికి వందనములు చెప్పిరి. ముందు దేవునికి, తర్వాత తెచ్చిన మనిషికి వందనములు చెప్పిరి. ముందు దేవునికి స్తోత్రములు తర్వాత మనిషికి వందనములు. వర్షము వస్తోంది అని దేవునికి స్తోత్రములు చేస్తారా? దేవుడు మనకు వర్షము విందు ఇచ్చేటపుడు, మరి దేనిని స్తుతించవద్దు దేవునినే స్తుతించాలి (యిర్మీయా 14:22).

తినుటకు ముందు ప్రార్ధించక స్తుతించాలి. ఈ రెండు కలిగియుంటే అదే అసలైన క్రైస్తవ బ్రతుకు. ఒక మిషనెరీ దగ్గరకు సున్నపు గుల్లలు తీసికొని వస్తే ఖరీదు అడిగి దొరగారు తీసుకున్నారు. అపుడు లెక్క ఇచ్చేటప్పుడు ఆ మూడు తంబలకు సరిపోయే డబ్బులేదు. ఆ వర్తకుని చేతులలో లెక్కకు తక్కువైన గుల్లలు కొలిచి అతనికి తిరిగి ఇచ్చివేసినాడు. అపుడు ఆ వర్తకుడు ఎంత ఆశ్చర్యపడినాడో! అతని ముఖములో కృతజ్ఞత ఆశ్చర్యము కలిగినది. ఎవరు ఏది ఇచ్చినను, దేవునిని స్తుతించవలెను. ***ఉప్పు తక్కువైతే స్తోత్రము*** అని అనవలెను. ప్రతిదాని విషయములోను ప్రభువును స్తుతించుట చాలామంచిది. సృష్టి యావత్తు దేవునివలన సృజింపబడినది గనుక స్తుతించాలి. రెండవది ఆ సృష్టిలోనిది తీసికొని మనము వాడుకొనుటనుబట్టి దేవుని స్తుతించాలి.

**మొదటి విందు:-** కలరా వచ్చినవారికి ఆకులుతీసికొని రసాన్ని పిండి ఇవ్వాలి. త్రాసుపాము కరిస్తే వెంటనే మురకుండాకు

పసరు నోటిలో, ముక్కులో, కంటిలో, చెవులలో ఆ కరచిన గాయములో ఆ పసరు పిండితే తక్షణమే విషము విరిగి పోతుంది. ఈ ఔషధములు సృష్టిలో ఉన్న వస్తువులనుండి మనము ఏర్పాటు చేసికొంటున్నాము. ఈ సృష్టిలోనివి అన్నియు రెండుగా ఉన్నాయి. మందులు, వస్త్రములు ఎక్కడవి? ఈ సృష్టిలో మనదేదిలేదు. మహమ్మదీయులు చెప్పినట్లుగా స్తుతిచెయ్యాలి. కొంతమంది అంటారు: ప్రార్ధనక్కరలేదు, స్తుతే కావాలంటారు. అయ్యగారు ప్రార్ధన, స్తుతి రెండు కావాలని అంటారు. ఒకరొచ్చారు ప్రార్ధన చేయుటకు సమయమేలేదు గనుక స్తుతి చెయ్యాలి. ఒక మనిషి జబ్బుగా ఉంటాడు ఏమి చెయ్యాలి? ప్రార్ధన చేసినను వెంటనే స్తుతి చేయాలి. స్తుతి మానితే ప్రార్ధన ఫలితము లేదు. మందువేసిన, ప్రార్ధన చేసిన, ఒకవ్యక్తి చనిపోతాడు. అప్పుడు ఆ మనిషి ఏమి చెయ్యాలి? స్తుతి చెయ్యాలని మత్తయిలో ఉన్నది. ఎందుకంటే ఆలాగు అతనిని దేవుడు తీసికొని వెళ్ళకపోతే కొంతకాలము ఆయుష్కాలమిస్తే, ఏదో పాపములోపడి నాశనము అవుతాడు. ఇపుడే చనిపోతే హేడెస్సుకు పోతాడు, రక్షింపబడతాడు. అయితే ఈ కార్యము దేవుడు చేసినాడా? మనిషి చేసాడా? దేవుడు ఇచ్చినట్లే గనుక ఆయనకు వందనములు చెప్పాలి.

**రెండవ విందు:-** ఇది ప్రభు భోజనము అనగా గుడిలో పాదిరిగారు ఇచ్చేది. అది క్రైస్తవ విశ్వాసులకు మాత్రమిచ్చేది. అదియొక విందు. అది ఎందుకు విందైనది? చెప్పండి. ఆత్మ బలము కొరకు, శరీరబలము కొరకు ఇవి రెండు ఉపకారములు. ప్రభువు శరీర రక్తములు ఉభయ జీవితములకు మేలైయుండును గనుక గుడిలో ఇచ్చే భోజనము పాప పరిహారము కొరకు. మనము ఇంటికి వెళ్లిన తర్వాత పాపక్రియలు లేక పాప ఆలోచనలు జ్ఞప్తికి వచ్చును అదే నైజపాపము. ఇది పోవుటకొరకే దర్శనములలో ప్రభువే స్వయముగా ఇస్తున్నారు. అట్టి అనుభవమునకై ప్రభువు మనలను సిద్ధపరచునుగాక! ఆమేన్.[1]

---

1. 4.12.1959వ సం॥లో దేవదాసు అయ్యగారు శుక్రవారం ఉదయం, గుంటూరు క్రీస్తు సంఘములో చేసిన ప్రసంగము.

# 9. దైవసంబంధి అనుభవములు

**ఆది. 18:1-14; లూకా 2:25-39; అపో. 9:1-6.**

దీవెన:- దైవలక్షణానుభవ ప్రియులారా! నేటిదిన వాక్య వర్తమానముద్వారా ఇందులోని అనుభవములన్నీ మీ అంతరంగములో ముద్రించునుగాక! ఆమేన్.

**అనుభవము:-** అనుభవము అనగా ఊహవల్లను, విశ్వాసము వల్లను క్రీస్తుప్రభువుని తెలిసికొన్న రీతిగానే అనుభవమును తెలుసుకొనవలెను. ఇది మొదటి రెంటికంటె ముఖ్యమైనది అనుభవ పూర్వకముగాను క్రీస్తుప్రభువు వల్ల మనము ఎట్లు తెలుసుకొనగలము.

**1. సంతోష అనుభవము:-** అన్న వస్త్రాదులవల్లను కావలసిన సర్వవస్తువులవల్లను కలిగే సంతోషము వేరు. విద్యవల్లను కలిగే సంతోషము వేరు విద్యవల్లను, ఘనతవల్లను, ఆరోగ్యమువల్లను, స్వజనులవల్లను కలిగే సంతోషము వేరు (వట్టి సంతోషములువేరు) ఊహ సంతోషమువేరు. ఇది చాలా మందికి ఉన్నది అయితే ఈ లోకములో ఉండి ఈలోకములోఉన్న సంతోషముగాక లోకము ఇయ్యనేరని సంతోషములో ఉంటే అది ప్రభుయేసువల్ల కలిగిన సంతోషమని యేసుప్రభువు ఇచ్చే సంతోషమని తెలిసికొనవలెను. ఇది అది రెండూ ఉంటే కలిగే సంతోషము కాదు యేసుప్రభువుంటేనే సంతోషము.

**2. జ్ఞాన అనుభవము:-** అనగా అంతా తెలిసినట్లు ఉండడము. మంచి, చెడ్డ, లోకము, పరలోకము, నరకము, సాతాను, నరుడు, దూతలు, బైబిలు, సర్వశాస్త్రములు, గడిచిన సంగతులు, నేటి సంగతులు రాబోయే సంగతులు. ఇవి అన్నియు తెలిసినవాడు నాకు

సమస్తము తెలుసును అని అనును. అట్టి స్థితి మనకు కలిగి యుండును. దీపము వెలిగింపగా చీకటిలో ఉన్న వస్తువులును అవి ఎక్కడెక్కడ ఉన్నవో వాటి స్థానములును, వాటి వాటి స్థితియు మనకు స్పష్టముగా కనబడును. ఆ విధముగానే మనకు మనస్సులో ఉండును. ఎందుకనగా యేసుప్రభువు మనతో ఉన్నాడు గనుక.

**3. స్వానుభవము:-** అనగా కష్టములను సంతోషముతో సహించుట, నిందలు, శోధనలు, ప్రార్ధనకు జవాబు లేకపోవుట. పడిపోవుట ఎండ, వాన, అపజయము, కరువు, వ్యాధి, దయ్యపు కళలు ఈ మొదలైనవి మన జీవితకాలములో జరుగునప్పుడు లెక్కచేయకూడదు (లక్ష యాభైవేలు వచ్చును). పాట:- యెహోవా మా తండ్రి గాడా! లక్షపెట్ట మిహ బాధలకు.

**4. స్థానానుభవము:-** మనము ఎక్కడ ఉన్నను దేవునియొద్ద ఉన్నట్లు దేవుడు మనతోనే ఉన్నట్లు భావించుకొందాము. బురదలో ఉన్నను, నీళ్లలో ఉన్నను, ఇసుకలో ఉన్నను, నెబుకద్నెజరుయొక్క అగ్నిగుండములో ఉన్నను, గలిలయ సరస్సులో ఉన్నను గాలి తుపానులో, ఉన్నను సుందర్ సింగువలె పాడునూతిలో నున్నను, దేవుని ఒడిలో ఉన్నట్లుగానే ఉండును. ఇది మహా గొప్ప అనుభవము. శ్రమ, విపత్తుగల దేశములోనున్నను, గాలిలో ఉన్నను, నిద్ర అవస్థలోనున్నను నేను నా తండ్రి యొద్దనే ఉన్నాను, అని తలంచుకొనవలెను.

**5. ఐక్యానుభవము:-** ఒంటరిగా ఉన్నప్పుధు సహితము నేను ఒంటరిగాలేను. తండ్రి నేను ఉన్నామని తలంచుచుందును. ఏ పని చేసినప్పుడైనను నేను ఒక్కడనే చేస్తూ ఉన్నాను అని అనుకొనను,

తండ్రి నేను కలిసి పని చేస్తున్నాను అనుకొందును. శ్రమకాలములో నేను ఒక్కడనే శ్రమ అనుభవించుటలేదు. తండ్రికూడా పాలుపొందుచున్నాడని నాతోకూడా కాడిని మోయుచున్నాడని తలంచుచుందను.

**6. సమృద్ధానుభవము:-** ఏమియు లేకపోయినను అంతయు కలిగియున్నాను అని పౌలువలె ఆనందింపగలను. తండ్రి కలుగజేసిన దంతయు నాదే అని ఉత్సాహపడుదును. తండ్రి పెద్ద కుమారునితో అన్న మాటలు జ్ఞాపకము తెచ్చుకొనండి (నాకు కలిగిన అంతయు నీదే) కీర్తన 23వ అధ్యాయము. యెహోవా నా కాపరి అని దావీదు పాడినట్లు మనమును పాడుదుము.

**7. జనకానుభవము:-** మనము పైనున్న ఆరు విషయములు కలిగియుండుటచూచి తండ్రి ఎంతో ముచ్చటపడును. అనగా నా బిడ్డలు లోకము ఇయ్యనేరని సంతోషము అనుభవించుచున్నారనియు అంతయు తెలిసిన జ్ఞానులవలెయున్నారనియు కష్టములమీద నడుచునట్టి జయశాలురైయున్నారనియు నన్నే నివాసస్థానముగా చేసికొన్నారనియు నాలో ఐకమత్యము కలిగియున్నారనియు సర్వమును తమదేయని ఉత్సాహపడుచున్నారనియు చూచి తండ్రి ఎంతో ముచ్చటపడును. "అంతయు మనదేగదా యేసునికున్నదంతయు మనదెగదా!" ॥బహుగా॥

పరమతండ్రీ! ఈ అనుభవ అంతస్థులన్నీ మన ప్రతిదిన అనుభవములో ఉంచునుగాక! ఆమేన్.[1]

1. 1947వ సం॥లో దేవదాసు అయ్యగారు రాజమండ్రిలో చేసిన ప్రసంగము.

# 10. గెదరేనీయుల దేశపు మిషనెరీ

## మార్కు 5:7; లూకా 8:28.

వాక్యాసక్తికలిగిన విశ్వాసులారా! నేటి వర్తమానముద్వారా ప్రభువు మీకు తన స్వస్థత దీవెనలు ఇచ్చునుగాక! ఆమేన్.

సేన దయ్యము పట్టిన వ్యక్తి దూరమున ఉండి, యేసుని చూచెను. అతడు గోరీలలో తన నివాసస్థలమువద్ద నుండెను అతడు చేసిన పనులు (1) యేసు సముద్రమునుండి వచ్చుచుండగా దూరమునుండి చూచుట ఒకకార్యము. (2) రెండవ కార్యము యేసునొద్దకు వచ్చుచుండెను. (3) నమస్కరించెను. ఈ మూడు ముఖ్యకార్యములేకాక సాగిలపడుట నాల్గవపని. ఇవి పిచ్చివాడు చేసే, పిచ్చిచేష్టలుకావు, మంచిచేష్టలే. యేసురాకముందుచేసేవి పిచ్చిపనులు. (1) మనుష్యుల మీద పడుట, వారికి హానిచేయుట, వెర్రికేకలు వేయుట. ఇవి పిచ్చిచేష్టలు. ఇప్పుడు మంచిచేష్టలు చేస్తున్నాడు. అనగా చూచుట, పరుగెత్తుట, నమస్కరించుట, సాగిలపడుట, అంతేకాక పూజించుట మరియొక క్రియ. ఇవి పిచ్చివాని చేష్టలు, మాటలు కావు. దయ్యము అతనిలోనుండి మాట్లాడుచున్నది. పరుగెత్తుట, నమస్కరించుట, చూచుట, దయ్యమే. బైబిలులో "వాడు" అని వ్రాయబడియున్నది. దయ్యము అతనిని తోలుకొని వచ్చెను. అనగా దయ్యము, అతడు కలిసి వచ్చుట నమస్కరించుట జరిగెను. భూతపీడితుని ఎవరు తీసికొని వచ్చిరి. వ్రాతచూడగా ఇద్దరు కలుసుకొని వచ్చినట్లున్నది. అతడు ఆ దయ్యమును చూచెను. ఇద్దరు రెండు పనులమీద వచ్చిరి. ఇద్దరికి స్థలము ఒక్కటే. అతడు స్వస్థతకు వచ్చెను. దయ్యము– 'మా కాలమింకనురాలేదు, బాధపెట్టవద్దు, తీర్పు

ఇంకను రాలేదు. ఇప్పుడే ఎందుకు వచ్చినావు? ఇంకొక జీవిలోనికి వెళ్లుటకు సెలవు ఇమ్ము, మరియొక స్థలమునకు సెలవిమ్ము" అని అడుగుటకు వచ్చెను. కాని అతని హృదయములో కోరిక ఉన్నది: 'రక్షించు అనే కోరిక.' గాని దయ్యములో ఆ కోరిక లేదు. ముందు యేసుప్రభువు దయ్యమును పోగొట్టవలెను. అతడు పై మూడు పనులు చేసినాడు. నమస్కరించుట, పరుగెత్తుట, చూచుట. దూరమునుండి చూచుటలో ఏమున్నది? యేసుని చూచుట ఉన్నది. యేసు దగ్గరకు వెళ్లుట, యేసుకు నమస్కరించుట ఉన్నది. లోపట స్వస్థపర్చు అనే కోరిక ఉన్నది. అతని తల్లిదండ్రులు, స్నేహితులు, బాటసారులు అతని కూడా వెళ్ళలేదు. అనగా వీరెవరూ అతనిని ప్రభువు దగ్గరకు తీసికొని రాలేదుగాని దయ్యము తీసికొని వెళ్లినది. యేసుప్రభువు దగ్గరకు దయ్యము తన పనిమీద, అతడు తన పనిమీద వెళ్లినారు. ఈ స్వస్థిశాలకు రోగులను ఎవరు తీసికొని వచ్చినారు? అనారోగ్యము, జబ్బులే యేసునొద్దకు మనుష్యులను నడిపించును. జబ్బు దయ్యమువలన, పాపముచేత వచ్చెను. పాపమే జబ్బు తీసికొనివచ్చెను. మనిషి వచ్చినమాట నిజమే. మనిషిని జబ్బు తెచ్చినది నిజమే. పాపం జబ్బును తీసికొని వచ్చెను. పాపం సైతానువల్ల వచ్చెను, సైతాను-పాపం-రోగం అప్పుడు యేసునొద్దకు వచ్చుట జరిగినది. అనగా రోగియొక్క రాక. ఆ రోగివచ్చినట్టే, ఇప్పుడుకూడ యేసునొద్దకు రోగి, రోగము, పాపము, సైతానుకూడా రావలెను. ఎవరికొరకు వస్తారు? రోగం కుదుర్చుకొనుట కొరకు వస్తారు! యేసుప్రభువు వచ్చినప్పుడు సైతాను చాటున నున్నది. పైకి రోగం, రోగి కనబడుచున్నాడు. కనబడని సైతాను, బాగా కనబడే రోగము, రోగి

యేసునొద్దకు రావలెను. రాకపోతే సృష్టికర్తయైన దేవుడు నీ దగ్గరకు ఎలాగు రాగలడు? సైతానువలన పాపము వచ్చినది ఆ పాపమును బట్టి మనుష్యులందరూ పాపులయ్యారు. గనుక దేవుడు ఎవరికొరకు వస్తారు? ఆయన ఎవరికొరకు వచ్చారో, సువార్తికులందరు సంపూర్తిగా వ్రాసిరి. మీకు జబ్బు ఉన్నట్టు మీకు తెలుసు అలాగే పాపము, సైతాను ఉన్నదనికూడ మీరు తెలుసుకొనవలెను. అతనిలో పాపము ఉన్నది. దారినిపోయే వారిని హింసించుట. అది పాపక్రియ. రోగి స్మసానములలో నివాసము ఉన్నాడు. యేసుదూరమున ఉన్నాడు. రోగి దూరమునుండి చూడగలిగినాడు, పరుగెత్తగలిగినాడు, నమస్కరింపగలిగినాడు. ఎందుచేత? అపవిత్రాత్మ బయటకు రా! అని ఆయన చెప్పుచున్నాడు. గనుక రోగి పై మూడు పనులు చేయకలిగినాడు. దయ్యము ఇప్పుడు కదిలింది. ఇదివరకు స్థాపనముగా నున్నది. యేసుప్రభువు రాలేదు గనుక వదలలేదు. ఇపుడు పై మూడు పనులకు సందు దొరికింది. నాల్గవ కార్యము లోపల ఉన్నది. అది 'ప్రభువా! నన్ను రక్షించు' అనే ప్రార్థన. అతని నమస్కారములలో ఏమి అర్థమున్నది? ఏమి అభిప్రాయమున్నది.

**ఉదా:-** భిక్షకుడు వెళ్లుచుండగా, బాటసారి భిక్షకునికి నమస్కారము చేయునా? బాటసారి గవర్నమెంటు ఉద్యోగస్తునికి నమస్కారము చేయునా? చేయును. అలాగే భూతపీడితుడు యేసుని చూడగానే ఎవరో ఒక మహానుభావుడు, ఘనుడు వచ్చినాడు అని నమస్కరించెను. ఇదివరకు అదిలేదు మార్గస్తులను హింసించేవాడు. ఇప్పుడు ఎవరో గొప్పవారు అని గౌరవముగా ఉండెను. నమస్కారము వల్ల గౌరవించే లక్షణము అతనిలో కనబడుచున్నది.

రోగులారా! యేసుప్రభువు ఇక్కడున్నాడని తలంచుకొనండి, ఇద్దరు ముగ్గురున్నచోట యేసుప్రభువు ఉన్నారు అనేదే వాగ్ధానము గనుక ఇక్కడున్న యేసుప్రభువుకు నమస్కరించండి. ఆ రోగి ఎవరో మహానుభావుడని ప్రభువుకు నమస్కరించెను. అది గౌరవించే లక్షణము. నమస్కారము ఎప్పుడు చేస్తారు? గొప్పవారివల్ల ఉపకారము కలుగునని తలంచినప్పుడు, క్రిస్మసు బహుమానం కొరకు, క్రిస్మసుకేక్ కొరకు పిల్లవాడు నమస్కారము చేసెను. రోగి ఉపకార నిరీక్షణతో నమస్కారము చేసెను. అందు ఇంకా అర్ధమున్నది.

ఉదా:- బాలుడు కుక్కనుచూచి భయపడి ఎదుట వారివైపు చూచుట ఎందుకనగా, కుక్కనుండి తప్పించుమని. అలాగే ఇతను నమస్కరించుటలో- 'ఈ దయ్యముచాలా కాలమునుండి ఉన్నది. నన్ను విమోచించండి, రక్షించండి' అనే అర్ధమున్నది. బిక్షకుడు ఎందుకు సలాము చేయును? బహుమానము కొరకు కుర్రవాడు కుక్కనుండి కాపాడండి అన్నట్లు చూచెను. అట్లే 'ఈ దయ్యమునుండి నన్ను విమోచించండి' అన్నట్లు ప్రభువుకు నమస్కరించెను. గనుక ఇతనిలో విమోచన కొరకై నిరీక్షించే గుణమున్నది. ఇతని నమస్కారములో నిరీక్షించే లక్షణమున్నది. గనుక మీరు ఏమని యేసునొద్దకు వచ్చారు. నా పాపమును, జబ్బును, సైతానును, తీసివేయుము అని నిరీక్షించండి. మీలో గౌరవించే గుణము, నమ్మే గుణం ఉన్నది. అదే ప్రభువును గౌరవించేది మీ మేలుకై నిరీక్షించేదై యున్నది. ఆ భూతపీడుతుని దగ్గర నేనుంటే 'నీవేయని నమ్మిక' అని పాడుదును. ఆ భూతపీడితుడు యేసుప్రభువా! నీవేయని అని పాడినట్లు నేను చెప్పుచున్నాను. నేటి రోగులు నమ్మవలసినది ఈ కీర్తనలో నున్నది.

యేసుప్రభువు నొద్దకతడు పరుగెత్తుకొని వెళ్ళినట్లున్నది. యేసుప్రభువు బాగుచేస్తారని రోగులు అనేకులు వస్తున్నారు. అతడు గోరీలలోలేడు అక్కడనుండి పరుగెత్తి లేచినాడు. అతను పరుగెత్తుట వల్ల అతనిలోని ఆతురత, ఆశ కనబడుచున్నది. మనస్సులో గౌరవము, నమ్మకము; మనస్సులో పరుగెత్తుట, క్రియలోను ఉన్నది. మనస్సులో నమ్ముట, గౌరవము అవి చాలవు. ఆయనను ఆశ్రయించవలెను. ఆయన యొద్దకు పోవలెను. లేచి ఆయన దగ్గరకు రావలెను. (1) గౌరవించే గుణము (2) నమ్మే గుణము, (3) పరుగెత్తే గుణము, యేసుప్రభువు అంటే ఈ మూడు మనలో ఉన్నవా? అని పరీక్షించుకొనవలెను. గౌరవింపవలెను, నమ్మవలెను, ఆయన యొద్దకు రావలెను. ప్రభువు రోగి దగ్గరకు వచ్చుట ముఖ్యమా? ప్రభువు దగ్గరకు రోగి వచ్చుట ముఖ్యమా? రోగి వైద్యుడున్న స్థలమునకు వచ్చినపుడు జబ్బుపోవునా? లేక రోగి రోగి లాగుంటే జబ్బుపోవునా? యేసుప్రభువు నొద్దకు వచ్చిన యెడల బాగు. ఆయన ఏలాగైనా వచ్చినాడు. ఎందుచే సర్వవ్యాపి గనుక. ప్రభువు అక్కడున్నాడు గనుక రోగికూడా రావలెను. 'నాయొద్దకు వచ్చువానిని నేనెంత మాత్రమును త్రోసివేయను' ఇది ప్రభువు స్వరమై ఉన్నది గనుక ఇతడు వెళ్లెను. ఈ మూడు ముఖ్య గుణములు రోగిలో ఉండవలెను. అప్పుడు ఎవరూ తప్పిపోరు. బోధ, ప్రార్థన, తైలాభిషేకము, ఈ మూడునూ ఉండవలెను. అప్పుడు తప్పక స్వస్థత, మేలు, వృద్ధి కలుగును.

వృద్ధికోరుచున్న విశ్వాసులారా! ప్రతివారు వృద్ధి కోరుచున్నారు. పోయిన సం॥ ఆత్మీయ జీవితములో ఎక్కడ ఉన్నారో, అక్కడే ఉండక ఒక మెట్టు పైకి ఎక్కవలెను. వచ్చే సం॥ము మరొక

మెట్టు ఎక్కవలెను. దేవుడు తన వాక్యమును ఇట్టి వృద్ధిలోనికి వచ్చే నిమిత్తము మనకు ఇచ్చెను. దయ్యము పట్టినవాడు మొదట 1) ఎక్కడున్నాడు; 2) ఎక్కడి వాడు, 3) ఏమి పనిచేయుచున్నాడు. అతని కథనుబట్టి చూస్తే దేవుడు మనలనుకూడా మార్చునని తెలియును. మన దుస్థితినికూడ తీసివేయును. అతను అధోలోకములో, స్మశాన స్థలంలో దుస్థితిలోయున్నాడు. యేసుప్రభువు అతనికి తగిన ఏర్పాట్లు చేసియున్నారు. (1) అతనికి ఆజ్ఞఇచ్చెను. (2) ఉద్యోగస్థుడైనాడు. (3) ఆ పని ఫలితము కనపర్చినాడు. శ్మశానభూమి నుండి విడిపించిన అతనికి క్రీస్తుప్రభువు ఒకపని నియమించెను. గనుక అతను యేసుప్రభువుయొక్క ఉద్యోగస్తుడు. ఆఫీసులో గవర్నమెంటు ఉద్యోగముకాదు. యేసుప్రభువు అతని బయటకు లాగిపెట్టిన పని. ఏమనగా, నీవు, నీయింటి వారికి ప్రభువు చేసిన మేళ్లు చెప్పుచు సువార్త ఉద్యోగము చేయవలెను. ప్రతివారును మన ఇంటివారే. ప్రభువుయొక్క ఉపకారములను బోధించే ఉద్యోగమున్నది. ***దేవుని సంగతులు బోధించు ఉద్యోగముకంటె గొప్ప ఉద్యోగములేదు.*** ఇది అన్నిటిని మించిన పని, ఉద్యోగము. అన్ని దయ్యములనుబట్టిన వానిని బాగుచేసిన దేవుడు మనలను బాగుచేయలేడా! దేవుని వాక్యం ఎరుగని అతనిని మార్చిన దేవుడు మనలను మార్చడా? కాబట్టి ప్రియులారా! మీలో ఎవరూ నిరాశపడక దేవునివైపు చూడండి. ఇంత మంచిస్థితికి ఇతనితెచ్చిననట్లు నేడును ఆయన మనలను తేగలడు. మనలో ఉన్నదుర్గుణము మార్చును, మనలో ఎంత దిగులున్ననూ అది ఆయన తీసివేయగలడు. అదివరకు పంతులు పనిచేసినవానిని అదివరకు వర్తకం చేసినవానిని పిలిచి, మిషనువారు పాదిరి ఉద్యోగం ఇచ్చినట్లు

(ఆర్డినేషన్), ఆ ప్రకారముగానే ఆ రేవులో ఆయన ఆ పిచ్చివానికి ఆర్డినేషన్ ఇచ్చెను. ప్రభువు ఏమి పనిఇచ్చెను? బోధ పని. అయితే అతనిని ఎరిగిన వారు ఏమందురు. పిచ్చివాడుకాడా? దుస్థితిలోనివాడుకాడా? స్మశానవాసి కాడా? అందురు. అయితే ప్రభువు అతనిని మార్చి ఉద్యోగం ఇవ్వడం వట్టిదా? ప్రియులారా! ఎందరు ప్రభువువల్ల బాగైనారో వారందరు ఈలాగు చెప్పగలరు:

(1) నేను రోగినైయుండగా ప్రభువు నన్ను బాగుచేసినాడు. (2) యేసుప్రభువు నన్ను బాగుచేసెను, గనుకమమ్మునుకూడా బాగుచేస్తాడు. (3) నేను ఇదివరకు ప్రసంగము విన్నాను. అది మీకు చెప్పుచున్నాను అని మీరు చెప్పలేరా? ఆలాగుచేస్తే సువార్తికులు, బోధకులు, ప్రసంగీకులు, యేసుప్రభువు యొక్క సేవకులు మీరే అవుతారు. ఈరెండు ప్రసంగాలు, మీ ఇంటిలో, మీ గ్రామములో, మీ పట్టణములో చేయండి. **మీరు ఇన్ని బోధలు ఎందుకు విన్నారనగా మీరునూ వెళ్లిచెప్పుటకే.** రక్షింపబడిన ప్రతివారు ఇతరులనుకూడా రక్షించవలెను. ప్రభువుచేసిన మొదటి పని అతని బోధకునిగా నియమించెను. (1) నీవు వెళ్ళి, (2) నీ యింటివారికి చెప్పవలెను అని ఆజ్ఞాపించెను. (ఏమి చెప్పవలెను). క్రీస్తుప్రభువు నీకు చేసిన దానిని వెళ్లి చెప్పవలెను. యేసుప్రభువుయొక్క ఆజ్ఞ ఎందరి చెవులలో వినబడవలెను? ప్రభువునకు 12మంది శిష్యులున్నారు. ఆయన పరలోకానికి వెళ్లుతూ, వారికి ఒక ఉద్యోగం ఏర్పర్చెను. 'భూదిగంతములవరకు వెళ్ళి సువార్త చెప్పుడి, నేను మిమ్మును ఏర్పాటు చేసికొనియున్నాను' అనెను. 12మందిని, 70మందిని ఎట్లు ఏర్పర్చెనో అలాగే ఇతనికూడా ఏర్పర్చెను. అట్టి ఏర్పాటులోనికి ఇతనిని తెచ్చెను.

ఎంత ధన్యత! మీరు సర్వరాష్ట్రములకు వెళ్లండి! అన్యజనులయొద్దకు వెళ్లండి అని ఎట్లు ఆజ్ఞ ఇచ్చెనో, ఈ పిచ్చివానికిని అట్టి ఆధిక్యత ఇచ్చెను. ప్రసంగవాక్యం ఏదనగా, దేవుడు నీకు చేసిన ఉపకారం. ఆయన తాను పంపిన ఆ వ్యక్తికి (1) ప్రసంగ స్థలము ఇచ్చెను. అదే తన సొంత సొమ్ము. (2) ప్రసంగ జనము ఎవరనగా ఆ వ్యక్తి ఇంటివారు. (3) ప్రసంగ ఉద్యోగం సువార్తపని. ప్రభువు 1) బోధపని (ఉద్యోగం), 2) ఆజ్ఞ, 3) ప్రసంగ అంశం, 4) స్థలము, 5) జనము ఇచ్చెను. ఈ దినములలోను మనకుకూడా ఈలాగు ఇచ్చుచున్నారు. మొదట స్మశానములలోనున్న పిచ్చివానికి ఇచ్చెను. ఇప్పుడు మనము బాగుపడితే మనకును ఇచ్చును. పై వానికి ఇచ్చినట్లు మనకును అన్నియును ఇచ్చును.

(1) కథ:- గోరిలలో ఉన్నవానిని తెచ్చి బాగుచేసెను.

(2) కథ:- ఉద్యోగం, ఆజ్ఞ, ప్రసంగ అంశము, స్థలము, జనము, ఇచ్చినట్లు మనయెడలను ఈ రెండు పనులను చేయగలడు. క్రొత్త పాఠము ఇందులో దాగియున్నది. పై రెండు పనులు ప్రభువు అతనికి చేసిన పనులు. అయితే, అతడు చేసిన పనులున్నవి. శిష్యులకు లోకమంత అప్పగించెను. స్మశాన వాసికి తన ఇల్లే అప్పగించెను. అతడు- 'దేవుడు నన్ను బాగుచేసెను. నన్ను స్వస్థపరచెను' అను సువార్త చెప్పెను. సువార్తికులు ఆ సంగతులు చక్కగా వ్రాసిరి. ఏ ప్రాంతమునకు వెళ్ళినను దెకపోలి ప్రాంతములకు మొత్తము వెళ్ళి, దేవుడు నీకు చేసిన మేళ్లన్నియు చెప్పుము. లూకా 8. నీవు నీ యింటికి తిరిగివెళ్లి, నీ దేవుడు నీకెంత గొప్ప కార్యములు చేసెననో చెప్పుమనెను.

**దెకపోలి:–** అనగా అపరిశుద్ధ స్థలము. అక్కడ దేవుడు అతనికి చేసినవన్నియు ఈ వ్యక్తి చెప్పియుండెను. అతని దుస్థితి చరిత్ర అంతయు చెప్పియుండును. ఇది పెద్ద ప్రసంగము కాకుండ యుండునా? ఇతని పాఠము 5 వారములు చెప్పియుంటిని ఎంత చరిత్రయైనది! ఈ వివరము అంతయు కొందరు 1గంటలో ముగిస్తారు. అయితే, స్వదేశీ మిషనెరీ చరిత్ర వినిన కొందరు 'నాకేమి తెలుసునని బోధకు వెళ్లను!" అంటున్నారు. కొందరు 'నాకు చదువులేదు ఏలాగు బోధకు వెళ్లమంటారు!' అని అంటున్నారు. ఒక వృద్ధిరాలు నాయొద్ద బోధవిని వెళ్ళి, 'ఏమిటి! ప్రభువు వస్తున్నారు సిద్ధపడండి అని చెప్పనా? అని చెప్పెను. 1గం॥ నేను చెప్పితిని, ఆమె ఒకమాట చెప్పెను. అంతే చెప్పండి, అదేచాలును. మీరందరు ఆలాగు కొద్దోగొప్పో చేయగలరా? ప్రభువు అతనికి గొప్పకార్యములు, ఉపకారకార్యములన్నియు చేసెను. అతనికి చాలా ఉపకారములు చేసెను.

(1) 'ఇంతకు ముందు ఇతర ఇండ్లకు వెళ్ళేవాడనుకాను' అని ఇపుడు అని ఇండ్లకు వెళ్లేవాడు. (2) ఇతర దేశము వెళ్లేవాడనుకాను. అన్ని దేశములు వెళ్ళినాడు. (3) దిగంబరిని– వస్త్రములు ధరించియున్నాను. (4) దయ్యము పట్టినవాడను– దయ్యములను వెళ్లగొట్టుతున్నాను. (5) మునుపు భయంకరుడను, ఇపుడు ఇతరుల ఉపకారి; 'ప్రభువు కొంచెము చెప్పితే ఎక్కువ చేసెను'. అతడు పనిచేసినందుకు ఫలితము ఏమనగా అందరు ఆశ్చర్యపడిరి. వారి హృదయములోపల ఆశ్చర్యము పుట్టెను. ఈ కథలో ప్రభువు నేర్పిన దివ్యోపదేశములన్నియు నేర్చుకొని, మీరును ఆలాగు చేయండి.

ఆ పిచ్చివాడు బోధకుడు, ఇంటి బోధకుడు, టూరింగు ఇవాంజిలిస్టు. ఆయన మిషనెరీ సేవవల్ల అందరికి ఆశ్చర్యము కలిగినది. మీరు ఆలాగు చేయగలరా? ప్రజలందరూ ఇప్పుడే ఆశ్చర్యపడిరా? లేక ప్రభువు విషయములో ఎప్పుడైన ఆశ్చర్యపడినారా? మత్తయి 7వ అధ్యాయము చివరిలో ఆ సంగతి ఉన్నది. యేసు ఈ మాటలు చెప్పి ముగించిన తర్వాత ప్రజలు ఆశ్చర్యపడిరి. వారు (1) ప్రభువు మాటలకు ఆశ్చర్యపడిరి. (2) స్మశానవాసి మాటలకు ఆశ్చర్యపడిరి. మంచి సమయుని కథలో ఎక్కువ ఖర్చుచేస్తే ఇస్తాను అని ఉన్నదికదా! గనుక ప్రభువు వాక్యంద్వారా చెప్పినదానికంటె నేను ఎక్కువ చేసి తీరుదును అని ప్రతి ఒక్క సువార్తికుడు తీర్మానించుకొనవలెను.

1) ఇది నా మతము
2) ఇది నా వ్రతము } ఇవి సువార్తికుని తీర్మానములు.
3) ఇది నా హితము

గనుక చేసి తీరుదును. ఇతనికి ప్రభువు చెప్పనివి అనేకములు, అయిననూ ఇతడు తన ఇంటివారికిని దేశస్థులకును చెప్పియున్నాడు.

**ప్రార్థన:-** ఓ యేసుప్రభువా! ఈవేళ ఎందరు రోగులున్నారో, వారికి ఈ వర్తమానము వల్ల స్వస్థత ఇమ్ము. అతనికి శరీరాత్మల స్వస్థత ఇచ్చి, అతని సేవను దీవించినట్లు, వీరిని దీవించుమని త్వరగా వస్తున్న యేసుప్రభువుద్వారా వేడుకొనుచున్నాము. ఆమేన్.[1]

1. 20.3.1949వ సం॥లో దేవదాసు అయ్యగారు, గుంటూరు క్రీస్తుసంఘములో చేసిన ప్రసంగము.

గ్రంథకర్తలందరు :

ప్రథమ ముద్రణ 2005 ప్రతులు 5000

ఇది దేవుడు, యం. దేవదాసు అయ్యగారికి బైలుపరచిన

# బైబిలు మిషను ప్రచురణ

ముద్రణ

బైబిలుమిషను ప్రెస్, పెదకాకాని, గుంటూరు - 522 509.

ఫోన్ : 0863- 2556844; 2556148.

Bible Mission HQ Guntur